RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 31 అక్టోబర్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:127

# యుద్ధ ప్రాతిపదికన

## సహాయక చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్లకు ఉన్నతాధికారులకు సీఎం ఆదేశాలు





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికనసహాయకచర్యలుచేపట్టాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా చూడాలని, పశువులకు ఆపద రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీల్లో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని ఆదేశించారు.

తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఓఎస్?డీ వేముల శ్రీనివాసులు. విపత్తుల నిర్వహణ విభాగం స్పెషల్ సెక్రెటరీ అరవింద్ కుమార్, హైదరాబాద్ జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో పాటు తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఈ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానంగా వరి, పత్తి పంటకు నష్టం వాటిల్లిందని మంత్రులు, కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాతో పాటు, హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద నష్టం ఎక్కువగా ఉందని అంచనాకు వచ్చారు.

అన్ని చోట్ల వరి కోతలు మొదలయ్యాయని, అనుకోని ఉపద్రవం ఏది వచ్చినా రైతులకు ఆవేదన మిగులుస్తుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగినట్లుగా పౌరసరఫరాల విభాగం కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని చెప్పారు.

వర్షంతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయిందని, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోవటం రైతులు నష్టపోవటం ఆందోళన కలిగించిందని అన్నారు. కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గర్లోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మిల్లుల, గోదాములు అందుబాటులో లేని చోట దగ్గరలో ఉన్న ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికో ఇన్చార్జీ అధికారిని నియమించాలని, ఇప్పుడున్న ఇన్చార్జీలు నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వేరే వాళ్లను నియమించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతీ ఐకేపీ సెంటర్ నుంచి ఏరోజుకారోజు సాయంత్రం రిపోర్టు తెప్పించుకోవాలని, రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేసి అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.

వర్షాలకుధాన్యంతడవకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి. విధానవరమైన నిర్ణయాలు అవసరమైతే వెంటనే సివిల్ సప్లయిస్ కమిషనర్,సీఎస్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వరద తగ్గిన తర్వాత వ్యవసాయ, రెవిన్యూ విభాగం అధికారులు సంయుక్తంగా సర్వేలు చేసి నష్టపు అంచనాలు తయారు చేయాలని నివేదించారు.

తుఫాను, వర్షాల ప్రభావమున్న జిల్లాల్లో చేపడుతున్న సహాయక చర్యలు, రోడ్లు, రహదారుల పునరుద్ధరణ చర్యలు ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా ఇంచార్జ్ మంత్రులు సమీక్షించాలని సీఎం కోరారు. తమ సొంత జిల్లాల్లో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, ఇన్చార్జీగా ఉన్న జిల్లాల్లో ప్రజలను ఆదుకునే చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని చెప్పారు.

ఎంతటి విపత్తు వచ్చినా ప్రజలను ఆదుకునేందుకు జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు.

ఇప్పటికే రాష్ట్రంలో 16 జిల్లాలపై తుఫాను ప్రభావంఉంటుందనివాతావరణశాఖ హెచ్చరించిందని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలతో పాటు ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వెంటనే విద్యుత్తు పునరుద్ధరించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

వర్షాలతో ఖమ్మం జిల్లాలో ఒక డీసీఎం వ్యాన్, డ్రైవర్ వాగులో కొట్టుకుపోవటం దురదృష్టకరమని సీఎం అన్నారు. అన్ని రోడ్లు, రహదారులపై ఉన్న బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉంటే ఇలాంటి ఘటనలను నివారించవచ్చని సీఎం అన్నారు.

రోడ్లు, రహదారులపైకి వరద నీళ్లు వచ్చే ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాలు అటువైపు వెళ్లకుండా పోలీసులు నిషేధాజ్ఞలు అమలు చేయాలన్నారు. స్థానిక సీఐ, రెవిన్యూ అధికారులు వాహనాలు అటువైపు వెళ్లకుండా రెండు వైపులా బారికేడ్లు పెట్టాలన్నారు.

దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలని, కుంభ వృష్టి కురిసే సమయంలో ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసుల సేవలను వినియోగించుకోవాలని, అవసరమైతే హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్లను, అవసరమైన సామగ్రిని పంపించాలని సీఎస్, డీజీపీలను ఆదేశించారు.

వరంగల్లో తక్షణ సహాయక చర్యలకు అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్, డీజీపీకి ఆదేశించారు.

హైదరాబాద్ నుంచి హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే 9 రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేసి రెండు వేల మందిని

వరంగల్లో వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని సూచించారు.

వరంగల్లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, 24 గంటలు పరిస్థితిని పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ హెల్ప్ సెల్ను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలోనూ కమాండ్ కంట్రోల్ సెంటర్లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి వర్షాలు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

**రేపు సీఎం ఏరియల్ సర్వే**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రేపు ఉదయం వరంగల్, హుస్నాబాద్ వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేపట్టనున్నారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలు, పంట నష్టం వాటిల్లిన ప్రాంతాలను సీఎం పరిశీలిస్తారు. గురువారం ఉదయమే వరద ప్రభావిత జిల్లాలకు వెళ్లేందుకు రేవంత్ రెడ్డి సిద్ధపడ్డారు. ఆఖరి నిమిషంలో సీఎం పర్యటన రద్దయింది. వాతావరణం అనుకూలించకపోవటంతో హెలికాప్టర్ ప్రయాణం వీలు కాదని ఏరియల్ సర్వేకు అధికారులు అనుమతించలేదు. ఈరోజువాతావరణం అనుకూలించకపోవటంతోతాను రాలేకపోయానని, శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వేకు వస్తానని వీడియో కాన్ఫరెన్స్లో సీఎం ప్రకటించారు.

## SDRF, PR నిధులు వాడుకోండి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వార్తా 2 లో



## సామాజిక మాధ్యమం ఎక్స్ లో కాంగ్రెస్‌పై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది

ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తోంది

అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తుంది

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతున్నది

జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమన్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన డిపాజిట్‌ను కోల్పోయేలా ప్రజలు చేసినప్పుడు మాత్రమే, 2023లో వారు ఇచ్చిన ఆరు హామీలు, 420 వాగ్దానాలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రారంభిస్తుంది

కాంగ్రెస్ మరియు దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక కానీ కేటీఆర్ అన్నారు

## అనైతికంగా అజారుద్దీన్ మంత్రి కాకుండా బీజేపీ,బీఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



మేటి క్రీడాకారుడు అజారుద్దీన్ కేబినేట్ లోకి తీసుకోవాలని భావిస్తే బీజేపీ,బిఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తున్నాయి

కెప్టెన్ గా అజారుద్దీన్ దేశానికి సుదీర్ఘ కాలం సేవలు అందించారు

బీజేపీ,బిఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి

అజారుద్దీన్ కేబినేట్ లోకి తీసుకోవాలని సీఎం భావిస్తే దాన్ని అడ్డుకునేందుకు బీజేపీ కుటీల ప్రయత్నం చేస్తోంది

అజారుద్దీన్ గురించి దేశ, రాష్ట్ర ప్రజలకు తెలియంది కాదు

క్రీడా ప్రపంచానికే కాదు ఎంపీగా అజారుద్దీన్ ప్రజలకు సేవలందించారు

అజారుద్దీన్ ను మంత్రి కాకుండా ఎలక్షన్ కమిషన్ కు బీజేపీ నేతలు ఫిర్యాదు చేయడం విచారకరం

అనైతికంగా అజారుద్దీన్ మంత్రి కాకుండా బీజేపీ,బీఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం

బీజేపీ ద్వంద్వ వైఖరి ప్రజలకు తెలియాల్సి న అవసరముంది

గతంలో బీజేపీ రాజస్థాన్ లో ఉప ఎన్నిక అభ్యర్థి ని మంత్రిని చేశారు

శ్రీ గంగానగర్ జిల్లా శ్రీ కరణ్ పూర్ నియోజకవర్గం ఉప ఎన్నిక బీజేపీ అభ్యర్థిగా ఉన్న సురేంద్ర పాల్ సింగ్

ఉపఎన్నిక కు 20 రోజుల ముందు సురేంద్ర పాల్ సింగ్ ను మంత్రి వర్గంలోకి తీసుకున్నారు.

ఉప ఎన్నిక అభ్యర్థిని మంత్రిగా చేస్తే తప్పులేనిది? అజారుద్దీన్ మంత్రి చేస్తే తప్పేంటి అని బీజేపీ నేతలను సూటిగా అడుగుతున్నా

అజారుద్దీన్ తో ప్రమాణ స్వీకారం చేయించకుండా రాష్ట్ర గవర్నర్ పైన బీజేపీ ఒత్తిడి తీసుకువస్తోంది

బీజేపీ తో బిఆర్ ఎస్ కుమ్మక్కై ఉందని కేసీఆర్ కూతురు కవిత స్వయంగా చెప్పారు

మైనార్టీలకు లబ్ది చేకూరుతుందనే ఉద్దేశ్యంతోనే అజారుద్దీన్ ప్రమాణస్వీకారాన్ని బీజేపీ అడ్డుకుంటోంది

గవర్నర్ పై కేంద్రంలోని బీజేపీ ఒత్తిడి తెస్తుందన్న సమాచారం ఉంది

జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞులు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయం

అజారుద్దీన్ , కోదండరాంను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసి కేబినేట్ గవర్నర్ కి పంపింది.అక్కడ పెండింగ్ ఉంది.

కోర్టులో గెలిచితీరుతామన్న నమ్మకముంది. అజారుద్దీన్ కేబినేట్ లోకి రావడం ఖాయం

మంత్రిగా అజారుద్దీన్ మైనార్టీల శ్రేయస్సుకోసం కృషి చేస్తారన్న నమ్మకముంది

## జూబ్లీహిల్స్ లో గెలుపు కాంగ్రెస్ దే వార్తా 7 లో

ప్రజాబలం

31 అక్టోబర్ 2025 శుక్రవారం

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2.0

ఎన్నికల సంఘం మరో అడుగు ముందుకు వేసేందుకి సిద్ధమైంది. ఎంత వ్యతిరేకత వచ్చినా.. ఎన్ని రకాల విమర్శలు వచ్చినా.. పాన్ ఇండియా లేవెల్లో.. ఓటర్ సర్వే నిర్వహించాలని డిసైడ్ అయింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.. రెండో విడతకు తేదీలు కూడా ప్రకటించేసింది.. బీహార్ ఎన్నికల ముందు.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో చేసిన ఓటర్ జాబితా సవరణ.. ఇండియన్ పాలిటిక్స్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. బీహార్‌లో ఓటర్ సర్వేతో 60 లక్షలకు పైగా నకిలీ, బోగస్ ఓట్లని తొలగించింది ఎన్నికల సంఘం. దీనిపై.. అక్కడి రాజకీయ పార్టీల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ.. ఈ అంశంలో ఎన్నికల సంఘం దూకుడుగా ముందుకెళ్లాలని నిర్ణయించుకుంది. బీహార్ తర్వాత.. రెండో దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో.. ఓటర్ జాబితా సవరణ చేపట్టనున్నట్లు తెలిపింది. తొలి దశలో బీహార్‌లో.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపింది ఈసీ. ఎన్నికల అధికారులతో ఈసీ సమావేశాలు:. బీహార్‌లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణలో.. 90 వేల కంటే ఎక్కువ పోలింగ్ బూత్‌లను కవర్ చేశారు. ఈ ప్రక్రియలో.. రాష్ట్రం మొత్తం మీద ఎలాంటి అభ్యంతరాలు రాలేవని ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఓటర్ల భాగస్వామ్యం ఆదర్శమని.. ఎస్ఐఆర్‌లో పాల్గొన్న ఏడున్నర కోట్ల మంది బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు సీఈసీ జ్ఞానేశ్ కుమార్. తొలి దశ తర్వాత.. 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులతో.. ఈసీ సమావేశాలు నిర్వహించి.. సమగ్రంగా చర్చించింది. రెండో దశలో.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టబోయే 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పేర్లను ప్రకటించారు. అండమాన్ నికోబార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, పశ్చిమబెంగాల్‌లో.. సెకండ్ ఫేజ్ ఎస్ఐఆర్ నిర్వహించనున్నారు. ఇందులో.. 51 కోట్లమంది ఓటర్లు భాగం కానున్నారు. నవంబర్ 4 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ రాష్ట్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ జాబితాను డిసెంబర్ 9న ప్రకటిస్తామని, తుది జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న విడుదల చేస్తామని చెప్పారు. అస్సాంలో ఓటర్ల జాబితా సవరణని.. విడిగా నిర్వహిస్తామని తెలిపారు. పోలింగ్ అధికారులకు ట్రైనింగ్:. ఓటర్ లిస్టుల్లో.. ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితత్వాన్ని నిర్ధారించడమే లక్ష్యంగా.. ఎన్నికల సంఘం ఈ ఓటర్ సర్వే చేపట్టబోతోంది. 1951 నుంచి.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ని నిర్వహించారు. 2004లో చివరిసారి ఈ ఎస్ఐర్ ప్రక్రియ జరిగింది. వలసలు, ఫేక్ ఓట్లు, బోగస్ ఓట్లు, 2002 తర్వాత నమోదిత ఓటర్లలో మరణించిన వారి ఓట్లని తొలగించడం లాంటి కారణాలతో.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం తప్పనిసరిగా మారింది. ఇప్పుడు.. తొమ్మిదోసారి ఓటర్ జాబితాను సవరిస్తోంది ఎన్నికల సంఘం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించబడే 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఓటర్ లిస్టులను ప్రస్తుతానికి బ్లాక్ చేశారు. తర్వాత.. ఓటర్లకు అన్ని వివరాలతో కూడిన ప్రత్యేకమైన ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇస్తారు. అర్హత కలిగిన ఏ ఓటరుని కూడా మిస్ చేయకుండా.. లిస్టులో అనర్హమైన ఓటర్లు ఎవరూ లేకుండా చూసుకుంటారు. పౌరసత్వానికి ఆధార్ ఓ ధ్రువీకరణ పత్రం కాదని, అయితే.. ఎస్ఐఆర్‌లో దానినొక ఐడెంటిటీ ప్రూఫ్‌గా సమర్పించొచ్చని ఎన్నికల సంఘం ప్రకటించింది. పాన్ ఇండియా లెవెల్లో ఓటర్ సర్వే అంటే మామూలు విషయం కాదు. అయినాసరే.. ఈసీ ఈ విషయంలో బలంగానే ముందుకెళ్తోంది. మన దేశంలో ఓటరు జాబితా సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా.. డూప్లికేట్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు, వలస వెళ్లిన ఓటర్ల పేర్లను తొలగించేందుకే.. ఎన్నికల సంఘం.. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపడుతోంది. ఓటు వేసేందుకు అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు.. ఓటర్ లిస్టులో ఉండేలా చూస్తోంది. కోట్లాది మంది యువ ఓటర్ల చేరిక వల్ల.. ఓటర్ లిస్టులు కూడా అప్‌డేట్ కావాల్సిన అవసరం ఉంది. అయితే.. కొన్ని రాజకీయ పార్టీలు ఈ రివిజన్‌ని మద్దతిస్తుండగా.. మరికొన్ని ప్రతిపక్ష పార్టీలు ఈ ప్రక్రియ పట్ల తీవ్ర అభ్యంతరాలు, ఆందోళనని వ్యక్తం చేస్తున్నాయ్. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని.. ఈ రివిజన్ చేస్తున్నారని.. ఇది ఓటరు జాబితాలను తారుమారు చేసే ప్రయత్నమని ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ.. తమకు అనుకూలంగా లేని వర్గాలు, మైనారిటీలు, షెడ్యూల్డ్ కులాలు, మహిళలు, పేద వర్గాల ఓటర్ల పేర్లను.. వ్యూహాత్మకంగా జాబితా నుంచి తొలగించే కుట్ర అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో.. ఓటర్లు తమ అర్హతని నిరూపించుకునేందుకు బర్త్ సర్టిఫికెట్ల లాంటి పత్రాలను సమర్పించాల్సి రావడం.. నిరక్షరాస్యులు, పేదలు, వలస కార్మికులకు కష్టమని వాదిస్తున్నారు. బీహార్‌లో జరిగిన ఫస్ట్ ఫేజ్ రివిజన్ తర్వాత.. లక్షలాది మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారు. ముఖ్యంగా.. ప్రతిపక్ష పార్టీలకు ఓటు వేసే అవకాశం ఉన్నవారి పేర్లు.. ఎక్కువగా తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. దాంతో.. ఎస్ఐఆర్‌పై కొన్ని పార్టీల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వన్ మ్యాన్.. వన్ ఓట్ అనే సిద్ధాంతం:. ముఖ్యంగా.. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లందరూ జాబితాలో ఉండేలా చూడటమే.. ఎస్ఐఆర్ లక్షఅయం. వన్ మ్యాన్.. వన్ ఓట్ అనే సిద్ధాంతాన్ని బలోపేతం చేసే ఉద్దేశం కూడా ఉంది. అనేక రాజకీయ పార్టీలు గతంలో ఓటర్ లిస్ట్‌లపై ఆందోళన వ్యక్తం చేశాయి. వాటన్నింటిని పరిష్కరించేందుకు కూడా ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఎస్ఐఆర్‌లో భాగంగా.. ఓటర్ జాబితాలోని ఓటర్లందరికీ.. బూత్ లెవెల్ ఆఫీసర్లు.. ప్రత్యేక ఎన్యూమరేషన్ ఫామ్స్ అందిస్తారు. అందులో.. సమగ్రమైన ఓటర్ జాబితాకు కావాల్సిన అన్ని వివరాలు ఉంటాయి. బీఎల్‌వోలు.. ప్రతి ఇంటికి 3 సార్లు వెళ్తారు. వలస వచ్చిన ఓటర్ల సమస్యని కూడా పరిష్కరిస్తారు. అంతేకాదు.. ఓటర్లు కూడా తమ ఎన్యూమరేషన్ ఫామ్స్‌ని ఆన్‌లైన్‌లోనూ సమర్పించొచ్చు. బీఎల్‌వోలు.. ఫామ్స్ పంపిణీ చేయడం ప్రారంభించాక.. ఓటర్ల తమ వివరాలను పాత ఓటర్ లిస్టుతో ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. 2003 ఓటర్ లిస్టులో.. తమ పేరు ఉందో లేదో చూసుకోవాల్సి ఉంటుంది. వారి పేర్లు గానీ వారి తల్లిదండ్రుల పేర్లు గానీ 2003 నాటి ఓటర్ లిస్టులో కనిపిస్తే.. వారు ఎలాంటి అదనపు పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదు.ఓటర్లు.. తమ చేరికను నేరుగా ఆన్‌లైన్‌లోనే ధ్రువీకరించుకునే అవకాశం కల్పించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పారదర్శకతని కాపాడేందుకు:. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పారదర్శకతని కాపాడేందుకు.. అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు.. రాజకీయ పార్టీల ప్రతినిధులను కలిసి.. ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి వివరించనున్నారు. ఎందుకంటే.. అనేక సార్లు రాజకీయ పార్టీలు ఓటర్ లిస్టుల గురించి ఆందోళనలు లేవనెత్తాయ్. అందువల్ల.. ఓటర్ లిస్టులో కచ్చితత్వం, పారదర్శకతని నిర్ధారించేందుకు.. ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలని నిర్ణయించింది. ఈ రివిజన్‌లో భాగంగా.. ప్రతి బూత్ లెవెల్ అధికారికి.. దాదాపు వెయ్యి మంది ఓటర్ల బాధ్యత అప్పగిస్తారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాన్ని.. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మానిటర్ చేస్తారు. బీహార్ మోడల్‌లా.. ఈ ప్రక్రియని విజయవంతం చేయడమే లక్ష్యమని చెబుతోంది ఈసీ. అదేవిధంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో.. ఎలాంటి దోషాలు లేని సమగ్రమైన ఓటర్ లిస్టులను ప్రకటించడమే.. రెండో దశ ఎస్ఐర్ లక్ష్యమని ఎన్నికల సంఘం గట్టిగా చెబుతోంది

# SDRF, PR నిధులు వాడుకోండి

**అప్రమత్తతతో ప్రమాదాన్ని నివారించగలిగాము**

**వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు SDRF (STATE DISASTER RELEEF FUND), PR 27 నిధులు వాడుకొని, తదుపరి 30 రోజుల్లో RATIFYచేసుకోవాలని, నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, ప్రభుత్వ యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని డిప్యూటీ సీఎం అన్నారు. రాబోయే 24 గంటలు కలెక్టర్లు ఇతర అధికారులు సైక్లోన్, MANUVAL దగ్గర పెట్టుకొని సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం వివరించారు. తుఫాను ప్రభావం దురదృష్టకరం, కృష్ణాజిల్లా నుంచి నల్లగొండ, ఖమ్మం జిల్లా మీదుగా వెళ్లడంతో ఉత్తర తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పత్తి పంటను కాపాడుకోగలిగాం అన్నారు. తుఫాను నేపథ్యంలో ఉత్తర, దక్షిణ సీఎండీలు మొదలుకొని విద్యుత్ శాఖ యావత్తు తుఫాను సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయి అని డిప్యూటీ సీఎం తెలిపారు. భారీ తుఫాను వచ్చినప్పటికీ ఎక్కడ విద్యుత్ సమస్య తలెత్తకుండా మొబైల్ వ్యాన్లు పెట్టుకొని సిబ్బంది ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు వెళ్లారని డిప్యూటీ సీఎం వివరించారు.

తుఫాను నేపథ్యంలో రెండు డిస్కాంల్ పరిధిలో 11. 33/11 కె.వి సబ్ స్టేషన్లు దెబ్బతినగా ఏడు సబ్ స్టేషన్ లను తిరిగి పునరుద్ధరించారు కొద్దిగంటల్లో మిగిలిన నాలుగు సబ్ స్టేషన్లను పునరుద్ధరిస్తారని వివరించారు. 101. 33 కెవి లైన్లు దెబ్బతినగా అందులో 96 లైన్లను ఇప్పటికే పునరుద్ధరించారు ఈరోజు మిగిలిన 5 లైన్లను పునరుద్ధరిస్తారని వివరించారు. 11 కెవి లైన్లు 237 డామేజ్ కాగా ఇప్పటికే 227 లైన్లను పునరుద్ధరించారని వివరించారు. DTR(డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్) లు 171 దెబ్బతినగా 49 ప్రాంతాల్లో పునరుద్ధరించారు మరో 122 ట్రాన్స్ఫార్మర్లను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం

# బెదిరింపు చర్యలకు పూనుకుంటున్న నవీన్ యాదవ్ పై చర్యలు తీసుకోవాలి.

## ...బీ ఆర్ ఎస్ నేత పల్లె రవి కుమార్ .....

జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బీ ఆర్ ఎస్ క్యాడర్ ను వారం లో కథం చేస్తానని బెదిరిస్తున్నారు

ఇది రాజ్యాంగ విరుద్ధం

ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు అవుతుంది

బెదిరింపు చర్యలకు పూనుకుంటున్న నవీన్ యాదవ్ పై చర్యలు తీసుకోవాలి.

ఎన్నికల కమిషన్కు ఈ అంశంపై ఫిర్యాదు చేశాం

ఎన్నికల కమిషన్ పై మాకు విశ్వాసం ఉంది

సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు

ఓట్లు రాబట్టేందుకు నేతలు బెదిరిస్తున్నారు.

స్వేచ్ఛగా ఓట్లు వేసేందుకు ఎన్నికల కమిషన్ కృషి చేయాలి.

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు నోటీస్ ఇస్తామని ఎలక్షన్ కమిషన్ సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు.

...బీ ఆర్ ఎస్ నేత కె .కిషోర్ గౌడ్ ....

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బీ ఆర్ ఎస్ కథం చేస్తానని బెదిరిస్తున్నారు

ఇది ప్రజాస్వామ్యంగా రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎన్నికల్లో అధికార పార్టీకి సంబంధించిన అభ్యర్థి బెదిరింపు ధోరణి తో వ్యవహరిస్తున్నారు



తక్షణమే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పోటీ నుంచి తప్పించాలి.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్రిస్టియన్ ప్రముఖులతో సమావేశం



క్రిస్టియన్ ప్రముఖులు బీఆర్ఎస్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్ రాజీవ్ సాగర్,బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, పార్టీ ములుగు జిల్లా శాఖ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, సీనియర్ నాయకుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఇందిరా నగర్ లో గురువారం పలువురు క్రిస్టియన్ ప్రముఖులతో సమావేశమయ్యారు.సమావేశానికి హాజరైన క్రిస్టియన్ ప్రముఖులు విద్యాసాగర్ రావు,జోసెఫ్ నాగేశ్వర్,విజయ్ కుమార్, రాకేష్,విలియం, ప్రశాంత్,లియో లూయిస్, సల్మాన్ రాజ్,ఉదయ్ బాబు మోహన్,మోజెస్ తదితరులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సుపరిపాలనలో మైనారిటీల సంక్షేమం, సముద్ధరణ, భద్రత కోసం జరిగిన కృషిని,అమలు చేసిన పథకాల గురించి రవిచంద్ర, సుదర్శన్ రెడ్డి,రాజీవ్ సాగర్ లు వివరించారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ ప్రముఖులు స్పందిస్తూ, తాము తెలంగాణ ఉద్యమంలో కూడా చురుగ్గా పాల్గొన్నామని, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సంపూర్ణ మద్దతునిస్తామని తెలిపారు.అందరికి శుభం జరుగాలని ఆకాంక్షిస్తూ వారు ప్రత్యేక ప్రార్థన చేశారు.







**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:**జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎర్రగడ్డ డివిజన్ గోకుల్ టాకీస్ ప్రాంతంలో డోర్ టూ డోర్ ప్రచారంలో పాల్గొన్న గోషామహల్ కాంగ్రెస్ నాయకులు ఎఐసీసీ ఏబీసీ కో ఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ మొహమ్మద్ ఇఫ్తాకార్ తదితరులు

# ఎంత కష్టం.. ... ఎంత నష్టం...
# రైతు కంట కన్నీరు...

విజయవాడ, అక్టోబరు 30, ఆంధ్రప్రదేశ్ లో మొంథా తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందకుండానే నాశనమయిపోయింది. 243 మండలాల్లో తీవ్ర పంటన నష్టం జరిగింది. చేతికి వచ్చిన పంట నేలవాలింది. అరటి, బత్తాయి వంటి తోటలు పూర్తిగా ఈదురుగాలులకు ధ్వంసమయ్యాయి. మిరప, పత్తి రైతులు నష్టపోయి కూడా ఆందోళన చెందుతున్నారు. కంది, అరటి, బొప్పాయి, వేరుశెనగ వంటి పంటలు భారీగా దెబ్బతిన్నాయి. 22 రెండు జిల్లాల్లో మొంథా తుపానుతో భారీగా పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ అన్ని జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు... వరి సాగు చేసిన రైతులు పూర్తిగా నష్టపోయారు. భారీ వర్షాలకు, ఈదురుగాలులకు వరిపంట దెబ్బతినింది. డెల్టా ప్రాంతంలో సాగవుతున్న వరి నేలకొరిగింది. వరి ప్రస్తుతం కంకుల దశలో ఉంది. మరికొద్ది రోజుల్లో పంట చేతికి వస్తున్న దశలో భారీ వర్షం, గాలులకు పంట దెబ్బతినింది. మరో పదిహేను రోజుల్లో పంట చేతికి వస్తుందనుకుంటున్న దశలో నష్టం వాటిల్లినట్లు అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పంటపై ఆశలు వదులుకోనున్నారు. వేల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు ఇక కోలుకోలేని పరిస్థితి నెలకొంది. పంట నష్టాన్ని అంచనా వేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతుల నుంచి వివరాలను సేకరిస్తున్నారు. పెట్టుబడి వచ్చే అవకాశం కూడా కనిపించడం లేదు. . వర్షపు నీరు పొలాల్లోకి చేరడంతో పంట పూర్తిగా నాశనయినట్లేనని అన్నదాతలు విలపిస్తున్నారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. ఈదురుగాలులు కూడా బలంగా వీస్తాయని, గంటకు అరవై నుంచి డెబ్బయి కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశమున్నందును ఎవరూ వీలయినంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు కోరుతున్నారు. వాగులు, నదులు దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని, అలాగే ప్రయాణాలు కూడా వీలయినంత మేరకు మానుకోవాలని సూచించింది.ఈదురుగాలులు వీస్తూ... మొంథా తుపాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు పడుతున్నాయి. గాలుల తీవ్రత కూడా పెరిగింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. తీరంలో అలలు ఎగసిపడుతున్నాయి. తుపాన్ ప్రభావంతో భారీగా ఈదురుగాలులు వీస్తున్నాయి.

ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. తీర ప్రాంతాల్లో పలు చోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. తుపాన్‌గా బలహీనపడుతున్న మొంథా రానున్న ఆరు గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాకఖ తెలపింది. ఆంధ్రప్రదేశ్ లోని 12 జిల్లాలకు భారీ వర్ష సూచన చే?ంది. తొమ్మిది జిల్లాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచనచేసిదం?. 9శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల వరకూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఎకరాకు ముప్ఫయి నుంచి నలభై వేల రూపాయలు నష్టం వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అరటి, కంది, బొప్పాయి, బత్తాయి వంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ లో అన్నదాతలు కోలుకోవడం కష్టమేనని అనిపిస్తుంది. ప్రభుత్వం పంట నష్టంపై అంచనాలు రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించింది. అయినా ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం వీరి నష్టాన్ని ఏమాత్రం పూడ్చలేదన్నది మాత్రం వాస్తవం.

# కూలిన బ్రహ్మంగారి ఇల్లు
# అరిష్టమా...

కడప, అక్టోబరు 30, ఏపీలో పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మొంథా తుపాను ప్రభావంతో పలుచోట్ల ఎడతెరిపి లేకుండా వానలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ జిల్లా కడపలోని బ్రహ్మంగారిమఠంలో కురిసిన వర్షానికి వీరబ్రహ్మేంద్రస్వామి నివాసం కూలిపోయింది. గత రెండు మూడు రోజులుగా ఇక్కడ వర్షం కురుస్తోంది. దీంతో ఈ నివాసం కూలిపోయింది. అయితే అధికారుల అలసత్వం కారణంగానే ఈ చారిత్రక స్థలానికి ఈ పరిస్థితి వచ్చిందని భక్తులు మండిపడుతున్నారు. వారసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శిస్తున్నారు.మొంథా తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నివాస గృహం కుప్పకూలింది. మొంథా తుపాను ప్రభావంతో గత కొన్ని రోజులుగా బ్రహ్మంగారిమఠంలో వర్షం పడుతోంది. ఎడతెరిపి లేకుండా వర్షం కురవటంతో వీరబ్రహ్మేంద్రస్వామి నివాసం కూలిపోయింది. అయితే ఈ ఘటనపై భక్తులు మండిపడుతున్నారు. కాలజ్ఞానకర్తగా వీరబ్రహ్మేంద్రస్వామి ప్రసిద్ధి చెందారు. ఎంతో మంది భక్తులు వీరబ్రహ్మేంద్రస్వామి సమాధిని దర్శించుకోవటానికి వస్తుంటారు. అలాగే నివాస గృహాన్ని సందర్శిస్తూ ఉంటారు.ఇంతటి చారిత్రక ప్రాశస్త్యం కలిగిన బ్రహ్మంగారి నివాస గృహాన్ని కాపాడాల్సిన అధికారులు.. ఆ విషయంలో అలసత్వం వహించారని భక్తులు మండిపడుతున్నారు.16 శతాబ్దం నాటి వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం పట్ల అధికారులు శ్రద్ధ చూపలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్నప్పుడు మరమ్మతులు చేయించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదంటున్నారు. ఈ విషయంలో బ్రహ్మంగారి వారసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. రూ.కోట్లు ఖర్చుపెట్టి బ్రహ్మంగారి మఠాన్ని అభివృద్ధి చేస్తున్నామంటున్న అధికారులు.. ఈ ఘటనకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నిస్తున్నారు.మరోవైపు బ్రహ్మంగారిమఠాన్ని సందర్శించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా పొరుగున ఉన్న కర్ణాటక నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారిమఠం అభివృద్ధి చేస్తామని అధికారులు చెప్తున్నారు. అయితే భక్తులకు మాత్రం కనీస వసతులు కల్పించడం లేదని ఇక్కడికి వచ్చే భక్తుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. తాజాగా వర్షం కారణంగా బ్రహ్మంగారి నివాస గృహం కూలిపోవటంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక కట్టడాన్ని కాపాడడంలో అధికారులు, వారసులు విఫలమయ్యారని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం కూలిపోవటంతో కొంతమంది భక్తులు అరిష్టమా అనే భయాందోళనకు కూడా గురౌతున్నారు.మరోవైపు బ్రహ్మంగారి మఠం నూతన అధిపతి నియామకం కోసం చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే వీరబ్రహ్మేంద్రస్వామివారి శిష్యులు, భక్తులతో పాటుగా పలువురు మఠాధిపతులు, స్వామిజీలతో దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మఠాధిపతిగా తమకు అవకాశం కల్పించాలని వేంకటాద్రి స్వామి, గోవింద స్వామి, భద్రయ్య స్వామి కోరారు. అలాగే తమ అర్హత పత్రాలను అధికారులకు అందించారు. ఆ తర్వాత భక్తులు, శిష్యులు, సమావేశానికి వచ్చిన ఇతర మఠాధిపతులు, స్వామిజీలు తమ అభిప్రాయాలు ఏమిటో రాతపూర్వకంగా అధికారులకు నివేదించారు.

ఈ అభిప్రాయాలను పరిశీలించి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

## ఏపీకి తీర ప్రాంతం..
## అదే ప్లస్.. అదేమైనస్...

కాకినాడ, అక్టోబరు 30, సువిశాల తీర ప్రాంతం ఏపీ సొంతం. తిరుపతి జిల్లా తడ నుంచి శ్రీకాకుళం జిల్లా డొంకూరు వరకు తీరం విస్తరించి ఉంది. అయితే ఏపీకి తీరం వరమో.. శాపమో తెలియని పరిస్థితి. ఎందుకంటే తరచూ తుఫానుల బెడద ఉంటుంది బంగాళాఖాతం నుంచి. ఏటా రెండు నుంచి మూడు తుఫాన్లు.. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి పెను తుఫాను. తుఫాన్లు వచ్చే క్రమంలో ఏపీ చిగురుటాకుల వణికి పోతుంది. తుఫాన్లతో అంతులేని నష్టం జరుగుతోంది. అయితే దేశంలో ఇతర రాష్ట్రాలకు లేనివిధంగా ఏపీకి మాత్రమే ఈ విపత్తులు ఎందుకు అనేది ఒక ప్రశ్న. అయితే ఏపీ భౌగోళిక స్థితిగతులే ఈ తుఫానులకు తరచూ కారణం. అందుకే ఏపీలో తీర ప్రాంతం పై తుఫాన్లు విరుచుకుపడుతుంటాయి.

× గుజరాత్ తర్వాత పెద్ద తీర రాష్ట్రం..

గుజరాత్ తరువాత అతి పెద్ద తీర రాష్ట్రం ఏపీ మాత్రమే. సుమారు 974 కిలోమీటర్ల పొడవైన తూర్పు తీరరేఖ మనది. ఇది బంగాళాఖాతం వల్ల ఏర్పడింది. బంగాళాఖాతం ఉష్ణ మండలంలో ఉంటుంది. అందుకే ఇక్కడ ఉండే సముద్రపు నీరు కూడా ఎక్కువ వేడిని కలిగి ఉంటుంది. వేడినీరు తుఫానుల ఉత్పత్తికి ముఖ్యమైన ఇంధనం గా మారుతుంది. అందుకే బంగాళాఖాతంలో తరచూ తుఫానులు వచ్చి ఏపీ ని ఇబ్బంది పెడుతుంటాయి.

× ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సముద్రాల కంటే బంగాళాఖాతంలో తుఫాన్లు ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఈ సముద్రానికి సంబంధించి ఏపీలో తీర ప్రాంతం అధికంగా ఉంటుంది.

× సాధారణంగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు, తుఫాన్లు వాయువ్య దిశగా లేదా వాయువ్య పడమర దిశగా కదులుతూ ఉంటాయి. అందుకే ముందుగా ఏపీని తాకుతుంటాయి. అటు తరువాత ఒడిస్సా తో పాటు పశ్చిమ బెంగాల్ వైపు సంభవిస్తాయి.

× ఆంధ్రప్రదేశ్కు ఎక్కువగా ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు తుఫాన్ల బెడద ఉంటుంది. ఒక్కోసారి ఇది డిసెంబర్ వరకు కూడా కొనసాగుతుంది.

× ఈశాన్యం నుంచి వచ్చే రుతుపవనాల గాలులు, సముద్ర ఉష్ణోగ్రతలు కలిపి తుఫాన్లు ఏర్పడడానికి కారణంగా మారుతున్నాయి. బంగాళాఖాతంలో వాయు పీడనంలో వచ్చే తేడాలు కూడా తుఫానులకు కారణం. ఈ తుఫానులకు ప్రభావితం అయ్యేది ముందుగా ఏపీ.

× ఏపీలో ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల వారికి ఎక్కువగా తుఫానుల తాకిడి ఉంటుంది. తీరానికి ఈ జిల్లాలు దగ్గరగా ఉండడమే అందుకు కారణం.

# ఎల్ ఆర్ఎస్ మరో 3 నెలలు గడువు

విజయవాడ, అక్టోబరు 30, ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ గడువు మరో మూడు నెలలు పొడిగించింది. అక్రమ, అనధికారిక లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ఆగస్ట్ నెలలో ఏపీ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ తీసుకువచ్చింది. ఈ గడువు అక్టోబర్ 31తో ముగుస్తోంది. అయితే లేఅవుట్ల డెవలపర్లు, ప్లాట్ల యజమానుల నుంచి ఊహించినంత స్పందన లేకపోవటంతో ఎల్ఆర్ఎస్ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని నిర్ణయం తీసుకుంది. జనవరి 23 వరకూ అవకాశం కల్పిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం గడువును మరో 3 నెలలు పొడిగించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్‌ను ఈ ఏడాది ఆగస్ట్ నెలలో ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఎల్ఆర్ఎస్ గడువు అక్టోబర్ 31న ముగియనుంది. అయితే ఎల్ఆర్ఎస్ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం జనవరి 23, 2026 వరకు దరఖాస్తులు దాఖలు చేసుకోవచ్చు. అయితే లేఅవుట్ల డెవలపర్లు, ప్లాట్ల యజమానుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవటంతోనే ఎల్ఆర్ఎస్ గడువును ఏపీ ప్రభుత్వం పొడిగించినట్లు భావిస్తున్నారు.అనధికార లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించడం కోసం ఆంధ్రప్రదేశ్ ఆమోదం లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ నిబంధనలు, 2020 కింద దరఖాస్తులను సమర్పించడానికి మరో మూడు నెలలు గడువు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిందని ఏపీ మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ గడువును 23.01.2026 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. మరోవైపు అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు నెలలో ఒఖీని తిరిగి ప్రవేశపెట్టింది. 2014 - 2019 మధ్యకాలంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అమలు చేసింది. 2024 ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం .. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన లేఅవుట్లపై అధ్యయనం చేపట్టింది.ఈ క్రమంలోనే అక్రమ లేఅవుట్లు ఎక్కువగా ఉన్నాయని గుర్తించిన ప్రభుత్వం.. ఖజానాకు అదనపు ఆదాయాన్ని సేకరించడానికి ఒఖీను తిరిగి ప్రారంభించింది. ఈ క్రమంలోనే మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ.. మున్సిపల్ కమిషనర్లు, పట్టణాభివృద్ధి అధికారులకు అక్రమ, అనధికార లేఅవుట్లను నియంత్రించాలని మార్గదర్శకాలను జారీ చేసింది.అక్రమ లేఅవుట్లను తొలగించాలని లేదా లేఅవుట్ల డెవలపర్లు ఒఖీ కింద దరఖాస్తులు చేసేలా ప్రోత్సహించాలని ఆదేశించింది. అయితే ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవటంతో మరో మూడు నెలలు గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. జనవరి 23వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

# అనంత వైసీపీలో షాక్..

అనంతపురం, అక్టోబరు 30, విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. కౌన్సిల్ సమావేశాలు నిర్వహించకుండా అభివృద్ధికి అడ్డుపడుతున్నారనే ఆరోపణలపై కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ తలారి రాజ్ కుమార్‌ను ప్రభుత్వం పదవి నుంచి తొలగించింది. ఆరోపణలపై నోటీసులు ఇచ్చినా స్పందించకపోవటంతోనే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీలోని పలువురు నేతలు, ఇతర పార్టీల్లోకి వలస వెళ్లారు. ముఖ్య నేతలు మొదలుకుని.. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా కూటమి పార్టీల్లో చేరిన పరిస్థితి. ఇక కార్పొరేటర్లు, కౌన్సిలర్లు గురించి చెప్పాల్సిన పని లేదు. దీంతో చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వైసీపీ అధికారం కోల్పోయింది. తాజాగా అనంతపురం జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ తలారి రాజ్ కుమార్‌ను.. ప్రభుత్వం ఛైర్మన్ పదవి నుంచి తప్పించింది. మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న రాజ్ కుమార్.. 15 నెలలుగా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సెప్టెంబర్ 22న షోకాజ్ నోటీసులు ఇచ్చింది.అయితే ప్రభుత్వం నుంచి షోకాజ్ నోటీసులు అందుకున్న మున్సిపల్ ఛైర్మన్ రాజ్ కుమార్.. నోటీసులపై వివరణ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వకపోవడంతో కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ రాజ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విధులకు విరుద్ధంగా వ్యవహరించడంతో పాటుగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించలేదనే కారణాలతో పదవి నుంచి తొలగిస్తూ ఏపీ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు 2024 నవంబర్ నెల నుంచి 2025 ఏప్రిల్ నెల వరకూ.. రెండు నెలల వ్యవధిలో నిర్వహించాల్సిన కౌన్సిల్ మీటింగులను రాజ్ కుమార్ నిర్వహించలేదని జీవోలో పేర్కొంది.మరోవైపు తలారి రాజ్ కుమార్.. పండ్లు విక్రయించే వ్యాపారి. మున్సిపల్ ఛైర్మన్ కాకముందు తోపుడు బండిపై పండ్లు విక్రయించేవారు. ఇంటర్ వరకూ చదువుకున్నారు. తలారి రాజ్ కుమార్‌కు భార్య విజయలక్ష్మి, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ పోషణలో భాగంగా రాజ్ కుమార్ 2021కి ముందు తోపుడుబండిపై పండ్లు విక్రయించేవారు. అయితే వైసీపీపై అభిమానంతో ఆ పార్టీలో కార్యకర్తగా పనిచేసేవారు. ఈ క్రమంలోనే వైసీపీ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఆయనకు లభించింది. కళ్యాణదుర్గం పదో వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆ తర్వాత ఆయనకు జాక్ పాట్ తగిలింది. ఊహించని విధంగా కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్ పర్సన్ పదవి వరించింది. అయితే ప్రభుత్వం మారటం.. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన తన పదవిని కోల్పోయారు.

# జగన్ తప్ప అంతా అన్ డ్యూటీ

విజయవాడ, అక్టోబరు 30 ఎదుటి వారిపై విమర్శలు చేసే ముందు.. మనం ఎలా ఉన్నామో గ్రహించాలి. ఒక వేలితో చూపిస్తే.. పది వేళ్ళు మన వైపే చూపించే రోజులు ఇవి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది అదే పరిస్థితి. అమ్మ పెట్టదు.. తిననివ్వదు అన్నట్టు ఉంది ఆ పార్టీ దుస్థితి. తుఫాన్ తో ఏపీ అల్లాడిపోతోంది. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. తన వయస్సును లెక్కచేయకుండా ప్రజలను విపత్తు నుంచి కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇటువంటి సమయంలో ప్రభుత్వానికి అండగా నిలవకపోయినా పర్వాలేదు. కానీ నిందించే ప్రయత్నం మాత్రం చేయకూడదు. చంద్రబాబు ప్రచార యావతో ఇదంతా చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోంది. అయితే ఇప్పుడు ఆ ప్రచారమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా మారుతుంది.ఇంత జరుగుతుంటే మీ అధినేత ఎక్కడ అంటే మాత్రం సమాధానం కరువవుతోంది.ప్రస్తుతం ఏపీలో తుఫా ను ముప్పు కొంతవరకు దాటినట్లు తెలుస్తోంది. ఒక్క సీఎం చంద్రబాబు కాదు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సైతం అదే పనిలో ఉన్నారు. మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు తమ స్థాయిలో కష్టపడు తున్నారు. సొంత జిల్లాలతో పాటు నియోజకవర్గాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఎలాంటి ఉపద్రవం ఎదురు ఎదురొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష హోదా కావాలని కోరుతున్న జగన్మోహన్ రెడ్డి కనిపించకపోవడం మాత్రం విమర్శలకు తావిస్తోంది. ప్రజల తరఫున అసెంబ్లీలో ప్రశ్నిస్తానని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి తనకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రజలు కష్టాల్లో ఉంటే అధికార పార్టీతో సమానంగా సేవలందించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది.ప్రస్తుతం బెంగళూరు ప్యాలెస్ లో ఉన్నారుజగన్మోహన్ రెడ్డి. తాడేపల్లి కి వచ్చేందుకు ప్రయత్నించారు. కానీ విమాన సర్వీసులు రద్దయ్యాయి.అందుకేరాలేకపోయారని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. రద్దయినవి కేవలం విమాన సర్వీసులు మాత్రమే. ఆయన రావాలంటే రోడ్డు మార్గంలో రావచ్చు కదా? కారులో ఓ 6 గంటలు ప్రయాణిస్తే చేరుకోగలరు కదా? అనే ప్రశ్నలు లాజికల్ గా వినిపిస్తున్నాయి. ఎక్కడైనా బలప్రదర్శనలకు, జన సమీకరణలకు దిగాలంటే ఇట్టే ఆలోచన చేసే జగన్మోహన్ రెడ్డి.. పోలీసులు అభ్యంతరాలు వ్యక్తం చేసినా? ఎన్నెన్ని అడ్డంకులు సృష్టించినా దాటి వెళ్ళిపోతారు. కానీ ప్రజలు కష్టాల్లో ఉంటే ఈ తెగువ ఎందుకు ప్రదర్శించడం లేదు అన్నది ప్రశ్న.

# పరుగులు పెడుతున్న వైట్ మెటల్

ముంబై, అక్టోబరు 30, (న్యూస్ పల్స్) వెండి ధరలు తగ్గాయి. ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గాయి, సురక్షిత స్వర్గధామాలకు డిమాండ్ గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ వచ్చే ఏడాది వెండి పెట్టుబడిదారులకు 50 శాతం వరకు రాబడిని అందించగలదని నిపుణులు విశ్వసిస్తున్నారు. గత రెండు వారాల్లో వెండి ధర 18 శాతం తగ్గిన తర్వాత, స్టాక్ మార్కెట్ వెలుపల ఆదాయం కోసం చూస్తున్న పెట్టుబడిదారులు కొత్తగా వెండిని కొనుగోలు చేయడాన్ని పరిగణించవచ్చు. ఇటీవలి బలహీనత ఉన్నప్పటికీ వచ్చే ఏడాది నాటికి వెండి 50 శాతం వరకు తిరిగి వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.రాబోయే కొన్ని నెలల్లో వెండి ధరలు ఔన్సుకు 50-55 డాలర్ల మధ్య స్థిరంగా ఉంటాయని, ఇటీవలి గరిష్టాల నుండి కొంత లాభం కోలుకునే అవకాశం ఉందని మేం విశ్వసిస్తున్నాము అని నిపుణులు అంటున్నారు. 2026 చివరి నాటికి ఇది ఔన్సుకు 75 డాలర్లకి చేరుకోవచ్చు. డాలర్ 90 వద్ద ఉంటే, దేశీయ ధరలు కిలోకు రూ.240,000కి చేరుకోవచ్చు.అంతర్జాతీయ వెండి ధరలు అక్టోబర్ 16న ఔన్సుకు 54.45 డాలర్ల నుండి 10.9 శాతం తగ్గి 48.59 డాలర్లకి చేరుకున్నాయి, దేశీయ ధరలు అక్టోబర్ 14న కిలోకు రూ.182,500 నుండి 18 శాతం తగ్గి రూ.149,500కి చేరుకున్నాయి. ప్రపంచ వాణిజ్యంలో మెరుగుదల కారణంగా రిస్క్ అప్పిటైట్ మెరుగుపడటం, సురక్షిత స్వర్గధామాలకు డిమాండ్ పెరగడంతో విలువైన లోహాల పట్ల పెట్టుబడిదారుల ఆసక్తి తగ్గింది, ఫలితంగా వెండి ధరలు తగ్గాయి. ఈ నెల ప్రారంభంలో భారీ ర్యాలీ తర్వాత ఈ తగ్గుదల వచ్చింది, దీని ఫలితంగా వ్యాపారులు లాభాలను బుక్ చేసుకున్నారు. గత సంవత్సరంలో వెండి డాలర్ పరంగా 44 శాతం, రూపాయి పరంగా 55.72 శాతం రాబడిని ఇచ్చింది.

# ప్రాణాలను కాపాడిన డ్రోన్లు.

బాపట్ల మొంథా తుఫాను సహాయక చర్యల్లో భాగంగా పరిస్థితి అంచనా వేసేందుకు ప్రభుత్వం డ్రోన్లను వినియోగించింది. బాపట్ల జిల్లా పర్చూరు వాగులో కొట్టుకుపోతోన్న వ్యక్తిని డ్రోన్ ద్వారా గుర్తించారు. వెంటనే అలెర్టు కావడంతో వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని పోలీసులు కాపాడారు. ఇదే కాకుండా.. లోతట్టు ప్రాంతాలను డ్రోన్ల సాయంతో పోలీసులు, అధికారులు పర్యవేక్షించారు. కొన్ని చోట్ల కొట్టుకుపోతున్న పశువులను డ్రోన్ల ద్వారా గుర్తించి ఒడ్డుకు చేర్చారు..

# మారుతోన్న స్వరం

నెల్లూరు, అక్టోబరు 30, ఏపీలోవైయస్సార్ కాంగ్రెస్ వాయిస్ మారుతోంది. తమకు తాము బలం పెంచుకొని గెలుస్తామన్న ధీమా ఉంటే పర్వాలేదు. కానీ కూటమి మధ్య విభేదాలు వస్తాయని.. సామాజిక వర్గాల లెక్కలు మారుతాయని.. అందుకే ఒంటరిగా పోటీ చేసే తాము గెలుస్తామని లెక్కలు వేసుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే ఇటువంటి లెక్కలు మూడుసార్లు వేసుకుంది ఆ పార్టీ. కానీ ఒక్కసారి మాత్రమే గెలిచింది. అయితే ఇప్పుడు అదే ఫార్ములా తో 2029లో సైతం గెలుస్తామన్న ధీమాతో ఉంది. కానీ అది ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా టిడిపి, జనసేన క్యాడర్ మధ్య గ్యాప్ పెరుగుతోందని వైసీపీ చెబుతోంది. ఆ గ్యాప్ తమకు లాభమని అంచనా వేస్తోంది.

ప్రధానంగా ఈసారి కాపు సామాజిక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ అవుతుందని వైసిపి అంచనాగా ఉంది. అందుకే కాపు సామాజిక వర్గంలో ఆగ్రహం, ఆవేదన పెంచే పనిలో పడింది. నందమూరి బాలకృష్ణ వైసిపి హయాంలో చిత్ర పరిశ్రమకు ఎదురైన పరిణామాల గురించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తనదైన శైలిలో జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేశారు. అయితే చిరంజీవిని తెరపైకి తెచ్చి కాపు సామాజిక వర్గాన్ని, మెగా అభిమానుల ముసుగులో రాజకీయం చేయాలని చూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇంకోవైపు కందుకూరు లో ఓ హత్యను కాపు, కమ్మ సామాజిక వర్గ మధ్య జరిగిన ఆధిపత్య పోరుగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. కాపుల్లో ఒక రకమైన మార్పు కోసం ఈ ఘటనను సాకుగా చూపే సాహసం చేసింది. కానీ ఈ విషయంలో అనుకున్నంత సక్సెస్ కనిపించలేదు. టిడిపి, జనసేన, బిజెపి నాయకత్వం విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టత ఉంది. ఆ మూడు పార్టీలు మరో 15 ఏళ్ల పాటు కలిసి వెళ్తాయని వారు బాహటంగానే చెప్పుకొస్తున్నారు. ఏకంగా రాయలసీమ వచ్చి ప్రధాని నరేంద్ర మోడీ కీలక ప్రకటన చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీ చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తామని తేల్చి చెప్పారు. అందుకే ఇప్పుడు నాయకత్వంతో పని లేకుండా రెండు పార్టీల క్యాడర్ పై ఆశగా ఎదురుచూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎన్నికలు సమీపిస్తున్న కొలది ఆ రెండు పార్టీల క్యాడర్ మధ్య గ్యాప్ పెరుగుతుందని అంచనా వేస్తోంది. 2024 ఎన్నికలకు ముందు కూడా క్యాడర్లో ఇదేవిధంగా గ్యాప్ వస్తుందని అంచనా వేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ అటువంటిది ఏమీ లేకుండా పోయింది. రెండు పార్టీల మధ్య సమన్వయం సాగింది. టిడిపి తో జనసేన కలవడాన్ని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల అనుకూలమైన వాతావరణం ఉన్నవారు జనసేనను విడిచిపెట్టి వెళ్లిపోయారు. పవన్ కళ్యాణ్ కూడా స్పష్టమైన ప్రకటన చేశారు. టిడిపి తో కలయిక ఇష్టం లేనివారు బయటకు వెళ్ళిపోవచ్చు అని తేల్చి చెప్పారు.

2029 ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ఇదే విషయం చెబుతారు. కానీ ఎందుకో ప్రభుత్వ వైఫల్యాలపై కాకుండా.. ఆ రెండు పార్టీల క్యాడర్ మధ్య వచ్చే గ్యాప్ పై ఆశలు పెట్టుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.

# క్యాష్ ఫర్ జాబ్...
# తమిళనాడును కుదిపేస్తున్న స్కామ్

చెన్నై, అక్టోబరు 30, తమిళనాడు రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. అక్కడ అధికార పార్టీకి విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే చుక్కలు చూపిస్తోంది. తాజాగా టీవీకే పార్టీ తమిళనాడు రాష్ట్రంలో చోటు చేసుకున్న కుంభకోణాన్ని బయటపెట్టింది. ఇది ఆ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో చోటుచేసుకుందని టీవీకే ఆరోపించింది.టీవీకే ఆరోపణల ప్రకారం చూసుకుంటే.. తమిళనాడు రాష్ట్రంలోని మునిసిపల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో ఉద్యోగాల భర్తీ నిర్వహించారు. ఈ క్రమంలో ఒక్క ఉద్యోగానికి 25 నుంచి 35 లక్షల వరకు లంచాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఓ మనీలాండరింగ్ కేసు కు సంబంధించిన వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ సోదాలు నిర్వహించింది. తద్వారా ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై తమిళనాడు పోలీస్ శాఖకు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ లేఖ రాసినట్టు తెలుస్తోంది.ఈ ముడుపుల వ్యవహారంలో బలమైన వ్యక్తులు ఉన్నారని ఈడీ అధికారులు అభియోగాలు మోపినట్టు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్రంలోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, జూనియర్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ల పోస్టుల భర్తీకి 2024 లో రిక్రూట్మెంట్ ప్రక్రియ మొదలుపెట్టారు. ఈ ఉద్యోగాలకు తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా 1.12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన తమిళనాడు ప్రభుత్వం 2,538 ని ఎంపిక చేసింది. వీరికి గత ఏడాదిలో ముఖ్యమంత్రి స్టాలిన్ నియామక పత్రాలు అందజేశారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది.ముఖ్యంగా 150 మంది అభ్యర్థులకు ప్రయోజనం కలిగించే విధంగా పరీక్షలలో అక్రమాలకు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ అభియోగాలలో వెల్లడించింది. ఈ 150 మంది అభ్యర్థుల నుంచి 25 నుంచి 35 లక్షల చొప్పున డబ్బులు తీసుకున్నారని కేంద్ర దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఈ వ్యవహారం వెనుక అనేక మంది రాజకీయ నాయకులు.. ఇంకా కొన్ని సంస్థలు ఉన్నట్టు ఈడి ఆరోపించింది. ఈ వ్యవహారం పై దర్యాప్తు జరపాలని తమిళనాడు హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ కు ఈడి లేఖ రాయడం కలకలం కలిగిస్తోంది. ఈ అక్రమాలకు సంబంధించి 232 పేజీలతో ఆధారాలు కూడా. ఈ పరీక్షను అన్నా యూనివర్సిటీ నిర్వహించింది. ఆ విశ్వవిద్యాలయంపై కూడా దర్యాప్తు చేపట్టాలని ఈడీ కోరినట్టు తెలుస్తోంది.ఈ వ్యవహారాన్ని తమిళనాడు మీడియా పట్టించుకోకపోయినప్పటికీ.. టీవీకే పార్టీ అధినేత ప్రధానంగా దృష్టి సారించారు. ఇటీవల కరూర్ ప్రాంతంలో జరిగిన తొక్కిసలాట ఘటన విషయంలో విజయ్ ని అధికార డిఎంకె టార్గెట్ చేసింది.

అనుకూల మీడియాలో అడ్డగోలుగా కథనాలను ప్రసారం చేయించింది.

అయితే అనువైన సమయం కోసం ఎదురుచూస్తున్న విజయ్.. అదును చూసి డీఎంకేను దెబ్బ కొట్టారు.. అంతేకాదు తమిళనాడు రాష్ట్రంలో ఉద్యమాలు నిర్వహించడానికి కసరత్తులు కూడా చేస్తున్నారు.

# కమలమా... సైకిలా...
# ఆలోచనలో వీవీ

విశాఖపట్టణం, అక్టోబరు 30, వి.వి. లక్ష్మీనారాయణ రాజకీయ పార్టీ పెట్టారు. జై భారత్ నేషనల్ పార్టీని పెట్టిన లక్ష్మీనారాయణ ప్రస్తుతం జనం సమస్యలకు దూరంగా ఉంటున్నారు. ఆయన గతకొంతకాలంగా రాజకీయ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాల్గొనడం లేదు. సొంత పార్టీ పెట్టిన లక్ష్మీనారాయణ ఏపీలో ఏదైనా రాజకీయ పార్టీలో చేరే అవకాశముందా? అన్న చర్చ కూడా జరుగుతుంది. అయితే ఆయన మాత్రం బయటపడటం లేదు కానీ, లక్ష్మీనారాయణకు మాత్రం పార్లమెంటు సభ్యుడిగా ఎన్నిక కావాలని బలంగా ఉంది. విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికై లోక్ సభలో అడుగుపెట్టాలని భావించినప్పటికీ రెండుసార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. మరి వచ్చే ఎన్నికలకు ఎలాంటి వ్యూహంతో వెళ్లనున్నారన్నది హాట్ టాపిక్ గా మారింది.. జేడీ లక్ష్మీనారాయణగా దక్షిణాది రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 1990 నాటి ఐపీఎస్ అధికారి అసలు పేరు వీవీ లక్ష్మీనారా యణ. సీబీఐలో జాయింట్ డైరెక్టర్ గా పనిచేయడంతో ఆయన పేరు జేడీ లక్ష్మీనారాయణగా స్థిరపడిపోయింది. దాదాపు ఏడేళ్ల సర్వీసు ఉండగానే ఉద్యోగానికి స్వచ్ఛంద రాజీనామా ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. సౌమ్యుడిగా, విజ్ఞాన వంతుడిగా ఆయనకు ఎంతో పేరుంది. మృదు స్వభావిగా కూడా ఆయన పేరు తెచ్చుకున్నారు. వృత్తి రీత్యా ఐపీఎస్ అయినప్పటికీ.. ఆయనలో ఎక్కడా కఠినత్వం జాడలు కూడా మనకు కనిపించవు. ముఖ్యంగా విద్యా విషయాలు, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం వంటి అంశాల్లో జేడీది అందె వేసిన చేయి. వివేకానందుని బోధనలు, దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలా భావనలను జేడీ ఎంతో నమ్మడమే కాకుండా వాటిని ప్రచారం కూడా చేస్తారు. ఇక, ఇప్పుడు ఆయన రాజకీయ నిర్ణయంపై అందరిలోనూ ఆసక్తి ఉంది. మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన యావత్‌మల్ సబ్‌డివిజన్ ఏఎస్పీగా మూడేళ్లు, నాందేడ్ ఎస్పీగా మూడేళ్ళు పనిచేశారు. పుణేలోని సాయుధ పోలీసు బెటాలియన్ కమాండెంట్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తిం చారు. డీఐజీగా పదోన్నతి పొందిన తర్వాత కేంద్ర సర్వీసులకు వెళ్లి సీబీఐలో బాధ్యతలు స్వీకరించి హైదరాబాద్ విభాగానికి బదిలీ అయ్యారు. హైదరాబాద్‌లోని సీబీఐ విభాగానికి 2006 నుంచి ఏడేళ్లపాటు నేతృత్వం వహించారు. ఇక్కడ ఉన్నప్పుడు లక్ష్మీనారాయణ ఐజీగా పదోన్నతి పొందారు. ఏడేళ్లలో అక్రమాస్తుల కేసులో జగన్‌తోపాటు ఐఏఎస్ అధికారులు, మంత్రులను అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సత్యం కంప్యూటర్ కుంభకోణమూ ఆయన నేతృత్వంలోనే దర్యాప్తు సాగింది. ఓబులాపురం మైనింగ్ కుంభకోణంలో కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధనరెడ్డిని అరెస్టు చేశారు. విశాఖ పార్లమెంటు నుంచి... అయితే లక్ష్మీనారాయణ 2019 ఎన్నికలకు ముందు జనసేనలో చేరారు. విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2029 ఎన్నికల నాటికి తన సొంత పార్టీ కాకుండా ఆయన ఏదైనా పార్టీలో చేరి విశాఖపట్నం నుంచి విజయం సాధించాలని కోరుకుంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరిస్తారన్న సమయంలోకూ స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా నిలిచారు. అవసరమైతే తాను టెండర్లలో పాల్గొంటానని చెప్పారు.


అలాంటి లక్ష్మీనారాయణ ఇటీవల కాలంలో విశాఖలోనూ పర్యటించడం చాలా అరుదుగానే జరుగుతుంది.

ఆయన వచ్చే ఎన్నికల నాటికి మాత్రం ఏదో ఒక పార్టీలో చేరి విశాఖపార్లమెంటు నుంచి పోటీ చేయడం ఖాయమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఏ పార్టీ అన్నది మాత్రం త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశముంది.


# క్యాష్ ఫర్ జాబ్...
# తమిళనాడును కుదిపేస్తున్న స్కామ్

చెన్నై, అక్టోబరు 30, (న్యూస్ పల్స్) తమిళనాడు రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. అక్కడ అధికార పార్టీకి విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే చుక్కలు చూపిస్తోంది. తాజాగా టీవీకే పార్టీ తమిళనాడు రాష్ట్రంలో చోటు చేసుకున్న కుంభకోణాన్ని బయటపెట్టింది. ఇది ఆ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో చోటుచేసుకుందని టీవీకే ఆరోపించింది.టీవీకే ఆరోపణల ప్రకారం చూసుకుంటే.. తమిళనాడు రాష్ట్రంలోని మునిసిపల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో ఉద్యోగాల భర్తీ నిర్వహించారు. ఈ క్రమంలో ఒక్క ఉద్యోగానికి 25 నుంచి 35 లక్షల వరకు లంచాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఓ మనీలాండరింగ్ కేసు కు సంబంధించిన వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ సోదాలు నిర్వహించింది. తద్వారా ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై తమిళనాడు పోలీస్ శాఖకు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ లేఖ రాసినట్టు తెలుస్తోంది.ఈ ముడుపుల వ్యవహారంలో బలమైన వ్యక్తులు ఉన్నారని ఈడీ అధికారులు అభియోగాలు మోపినట్టు తెలుస్తోంది. తమిళనాడు రాష్ట్రంలోని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, జూనియర్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ల పోస్టుల భర్తీకి 2024 లో రిక్రూట్మెంట్ ప్రక్రియ మొదలుపెట్టారు. ఈ ఉద్యోగాలకు తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా 1.12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన తమిళనాడు ప్రభుత్వం 2,538 ని ఎంపిక చేసింది. వీరికి గత ఏడాదిలో ముఖ్యమంత్రి స్టాలిన్ నియామక పత్రాలు అందజేశారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది.ముఖ్యంగా 150 మంది అభ్యర్థులకు ప్రయోజనం కలిగించే విధంగా పరీక్షలలో అక్రమాలకు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ అభియోగాలలో వెల్లడించింది. ఈ 150 మంది అభ్యర్థుల నుంచి 25 నుంచి 35 లక్షల చొప్పున డబ్బులు తీసుకున్నారని కేంద్ర దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఈ వ్యవహారం వెనుక అనేక మంది రాజకీయ నాయకులు.. ఇంకా కొన్ని సంస్థలు ఉన్నట్టు ఈడి ఆరోపించింది. ఈ వ్యవహారం పై దర్యాప్తు జరపాలని తమిళనాడు హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ కు ఈడి లేఖ రాయడం కలకలం కలిగిస్తోంది. ఈ అక్రమాలకు సంబంధించి 232 పేజీలతో ఆధారాలు కూడా. ఈ పరీక్షను అన్నా యూనివర్సిటీ నిర్వహించింది. ఆ విశ్వవిద్యాలయంపై కూడా దర్యాప్తు చేపట్టాలని ఈడీ కోరినట్టు తెలుస్తోంది.ఈ వ్యవహారాన్ని తమిళనాడు మీడియా పట్టించుకోకపోయినప్పటికీ.. టీవీకే పార్టీ అధినేత ప్రధానంగా దృష్టి సారించారు. ఇటీవల కరూర్ ప్రాంతంలో జరిగిన తొక్కిసలాట ఘటన విషయంలో విజయ్ ని అధికార డిఎంకె టార్గెట్ చేసింది. అనుకూల మీడియాలో అడ్డగోలుగా కథనాలను ప్రసారం చేయించింది. అయితే అనువైన సమయం కోసం ఎదురుచూస్తున్న విజయ్.. అదును చూసి డీఎంకేను దెబ్బ కొట్టారు.. అంతేకాదు తమిళనాడు రాష్ట్రంలో ఉద్యమాలు నిర్వహించడానికి కసరత్తులు కూడా చేస్తున్నారు.


## భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్
## -నేడు ఏక్తా దివస్... సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి




భారత దేశపు ఉక్కు మనిషి గా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జవేరిభాయ్, లాడ్ బాయి దంపతులకు 1875, అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జన్మించాడు. ఇతను ప్రముఖ స్వాతంత్ర యోధుడిగానే కాకుండా స్వాతంత్రానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సపలుడైన ప్రముఖుడిగా పేరుపొందారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుంది. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోధ్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నాడు. బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించాడు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించాడు. భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించాడు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించాడు. స్వాతంత్రానంతరం జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, ఉప ప్రధానమంత్రి గానూ బాధ్యతలను నిర్వహించాడు. దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడు. నెహ్రూ మంత్రిమండలిలో ఉన్ననూ అనేక విషయాలలో నెహ్రూతో విభేధించాడు. నెహ్రూ శాంతికాముకతను కాదని అనేక పర్యాయాలు బలప్రయోగం చేపట్టి సఫలుడైనాడు. కేవలం 40 మాసాలు మాత్రమే పదవిలో ఉన్ననూ అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించి 1950 డిసెంబరు 15న మరణించాడు. మరణించిన 4 దశాబ్దాల అనంతరం 1991లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదును ఇచ్చి గౌరవించింది. భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబరు 31న జాతీయ ఐక్యతా దినోత్సవంనుజరుపుకోవాలని భారత ప్రభుత్వం 24-10-2014న ప్రకటించింది.

# ముందుకొస్తున్న సముద్రం... మత్స్యకారుల పూజలు

బాపట్ల, కాకినాడ, అక్టోబరు 30, (ఏపీలో మొంథా తుఫాను వణుకు పుట్టించింది. రాష్ట్రం చిగురుటాకుల వణికిపోయింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ పెను విపత్తు తీరం వైపు వచ్చే క్రమంలో ప్రతిక్షణం భయం భయమే.

ఒకవైపు భారీ ఈదురుగాలులు, ఇంకోవైపు కుండపోతగా వానలు, మరోవైపు ఉవ్వెత్తున ఎగసిపడే రాకాసి అలలు ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేశాయి. శ్రీకాకుళం జిల్లా డుంకూరు నుంచి తిరుపతి జిల్లా తడ వరకు బంగాళాఖాతంలో కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ఎక్కడికక్కడే సముద్రం ముందుకు చొచ్చుకు వచ్చింది. దీంతో తీర ప్రాంతంలో భయాందోళనలు వ్యక్తం అయ్యాయి. చాలాచోట్ల తీరం కోతకు గురైంది. ప్రతి జిల్లాలోని తీరప్రాంతాల్లో ఇది స్పష్టంగా కనిపించిందితుఫాన్ దాటికి కాకినాడ తీరం అల్లకల్లోలంగా మారింది. తాళ్లరేవు నుంచి తొండంగి వరకు తీరం వెంబడి అలలు ఉవ్విత్తిన ఎగసిపడ్డాయి. తుఫాన్ తీరానికి సమీపిస్తున్న కొద్ది సముద్రంలో అలజడి మరింత తీవ్రంగా మారింది. తీరం వెంబడి రాళ్లగుట్టలు ఉన్నచోట ఎనిమిది నుంచి పది అడుగుల ఎత్తులో అలలు ఎగసిపడ్డాయి.

శ్రీకాకుళం జిల్లాలోని తీర ప్రాంతంలో సైతం ఇదే పరిస్థితి ఎదురయింది. విశాఖ లో సైతం అలలు ఎగసి పడటం, సముద్రం ముందుకు రావడం వంటి కారణాలతో బీచ్ ప్రాంతాలను పూర్తిగా మూసివేశారు. అటువైపుగా పర్యాటకులను రానివ్వలేదు. ఉప్పాడ మత్స్యకారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అర కిలోమీటర్ దూరం వరకు సముద్రపు అలల శబ్దం వినిపించడంతో మత్స్యకారులు భయపడిపోయారు. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి చూడలేదని చెబుతున్నారు. తీరానికి చెంతనే ఉన్న వందలాది గ్రామాలకు సముద్రపు నీరు చుట్టుముట్టింది. దీంతో అధికారులు మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు తరలించారు.సముద్రుడి ఉగ్రరూపం చూసి తీర ప్రాంతం వెంబడి మత్స్యకారులు(తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గతంలో చాలా విపత్తులు చూసామని.. ఏకకాలంలో వాన, ఈదురు గాలులు ఉన్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. అయితే ముందస్తు హెచ్చరికల విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫాన్ గా మారిన క్రమంలో ఏపీ ప్రభుత్వం ముందుగానే అప్రమత్తం అయ్యింది. ముందుగా మత్స్యకారులను అప్రమత్తం చేసింది. అప్పటికే చేపల వేటకు వెళ్లిన వారిని తీరానికి చేర్చింది. అయితే సముద్రం అల్లకల్లోలంగా మారిన క్రమంలో ఎక్కడికక్కడే మత్స్యకార మహిళలు పూజలు చేశారు. సముద్రుడు ఉగ్రరూపం నుంచి శాంతించాలని కోరుతూ తీరం వద్దకు వచ్చి మహిళలు పూజలు చేయడం కనిపించింది. అయితే తీరానికి తుఫాన్ తాకిన క్రమంలో 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. మొత్తానికైతే సముద్రుడి ఉగ్రరూపంతో మత్స్యకారులు బెంబేలెత్తిపోయారు.

# అయ్యప్ప మాల ధరించిన విద్యార్థి
# అనుమతించని పాఠశాల యాజమాన్యం

కుత్బుల్లాపూర్ పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి, పైప్ లైన్ రోడ్ లో గల షేర్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం అత్యుత్సాహం వివాదస్పదమయింది. అయ్యప్ప మాల ధరించిన 6వ తరగతి విద్యార్థిని స్కూల్ లోకి స్కూల్ యాజమాన్యం అనుమతించలేదు. స్కూల్ ముందటే విద్యార్థి పడుగాపులు కాస్తున్నాడు. గత వరం రోజులుగా ఇలానే ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసాడు. పాఠశాల ముందు ఎబివిపి విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి..

# కలకలం రేపుతున్న ఆపరేషన్ షట్టర్

జైపూర్, అక్టోబరు 30, (న్యూస్ పల్స్) ఆపరేషన్ షట్టర్ డౌన్ లో రాజస్థాన్ లోని ఝలావర్ పోలీసులు కేంద్ర ప్రభుత్వ సామాజిక పథకాలకు సంబంధించిన దేశంలోనే అతిపెద్ద సైబర్ మోసాన్ని బయటపెట్టారు. ఈ ముఠాలోని ఎనిమిది మంది సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. రాజస్థాన్ లోని కలెక్టర్లతో సహా దేశవ్యాప్తంగా 1,256 మంది అధికారుల లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్‌లను తస్కరించినట్లు పోలీసులు గుర్తించారు.

ఈ వ్యక్తులు 4,00,000 అద్దె ఖాతాలకు కోట్ల రూపాయలను బదిలీ చేశారు. జైపూర్‌లోని ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన రాష్ట్ర నోడల్ కార్యాలయంలో ఆపరేటర్‌గా ఉన్న మహ్మద్ లాయక్ ఈ మోసానికి ప్రధాన సూత్రధారిగా పోలీసులు నిర్ధారించారు. ఈ కుంభకోణంలో కేంద్ర ప్రభుత్వ అధికారి కూడా ప్రమేయం ఉందని పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే 11,000 ఖాతాలను స్తంభింపజేశారు. 10,000 ఖాతాలపై దర్యాప్తు జరుగుతోంది. ఇందుకు సంబంధించి ఝలావర్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ కుమార్ మీడియాకు వివరాలను వెల్లడించారు. "ఇప్పటివరకు ఎంత డబ్బు బదిలీ చేశారన్న దానిపై దర్యాప్తు జరుగుతోంది" అని అన్నారు. నాగౌర్, టోంక్, బార్మెర్, ఝలావర్, భరత్‌పూర్, ఫలోడి కలెక్టర్ల లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ముఠా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, జనధార్ పోర్టల్, సామాజిక భద్రతా పెన్షన్ పోర్టల్, విపత్తు నిర్వహణ శాఖ కు చెందిన ఆటోమా పోర్టల్ ద్వారా మోసానికి పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించారు. మోసగాళ్ల నెట్‌వర్క్ రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, అస్సాం, మణిపూర్ సహా అన్ని రాష్ట్రాలలో విస్తరించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసిన నిందితుల్లో రాష్ట్ర నోడల్ కార్యాలయంలోని ఆపరేటర్ల నుండి కలెక్టరేట్‌లో పనిచేసే ఉద్యోగుల వరకు ఉన్నారని పోలీసు సూపరింటెండెంట్ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది లబ్ధిదారులకు చెందిన అనుమానాస్పద డేటా, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల పోర్టల్‌లు, వెబ్‌సైట్‌లను హ్యాక్ చేయడం ద్వారా లక్షలాది రూపాయలను మోసం చేశారు. ప్రధానమంత్రి సమ్మాన్ నిధి పథకం కింద వారు అనేక మంది నకిలీ రైతులను కూడా సృష్టించారు. ఫలితంగా కోట్లాది రూపాయలను కొట్టగొట్టారు. నిందితుడు మొహమ్మద్ లాయక్ జైపూర్‌లోని ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన రాష్ట్ర నోడల్ కార్యాలయంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఇదే అదునుగా రాష్ట్ర నోడల్ కార్యాలయం అధికారిక ఐడీలను యాక్సెస్ చేయగలిగాడని పోలీసు సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తులు అధికారం కోసం ఉపయోగించడానికి రాష్ట్రంలోని జిల్లా నోడల్ కార్యాలయాల నుండి ఐడీలను సృష్టించడానికి అతను దీనిని ఉపయోగించాడు. నిందితులు కార్యాలయ సమయాల్లో, సాధారణంగా రాత్రి సమయంలో చట్టవిరుద్ధంగా సృష్టించిన లను యాక్టివేట్ చేసి, ఉదయం కార్యాలయం నుండి తిరిగి వచ్చిన తర్వాత వాటిని డీయాక్టివేట్ చేసేవాడని ఎస్పీ తెలిపారు. ఏజెంట్లు క్లోజ్డ్ ఖాతాల డేటాను సేకరించి నోడల్ అధికారి లాగిన్ ద్వారా పంపారని ఎస్పీ తెలిపారు. గ్రామాల్లో, ముఠా ఏజెంట్లు అనర్హులైన లబ్ధిదారుల డేటాను సేకరించారు. వారి రిజిస్ట్రేషన్ ల్యాండ్ సీడింగ్ లేదా ఇతర కారణాల వల్ల నిష్క్రియంగా ఉంది. వారు పథకాలకు మళ్లీ జోడించే నెపంతో ఆధార్, ఖాతా వివరాలను ప్రధాన ఏజెంట్‌కు ఇచ్చారు. తర్వాత వారు ఎక్సెల్ షీట్‌ను రాష్ట్ర నోడల్ కార్యాలయ ఆపరేటర్‌కు పంపారు. రాష్ట్ర నోడల్ కార్యాలయ ఆపరేటర్ జిల్లా నోడల్ అధికారుల కొత్త ఐడీలను సృష్టించారు. రాష్ట్ర నోడల్ కార్యాలయ ఆపరేటర్, మోసగాళ్ళు ని దాటవేయడం ద్వారా అనర్హులైన వ్యక్తులను కిసాన్ సమ్మాన్ నిధికి అనధికారికంగా అర్హులుగా చేయడానికి కార్యాలయ సమయాల్లో, రాత్రి సమయం తర్వాత లాగిన్ లను ఉపయోగించారు. తరువాత, నిందితులు లాగిన్ లను తొలగించారని పోలీసులు తెలిపారు. మొహమ్మద్ లాయక్: అతను జైపూర్‌లోని ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన రాష్ట్ర నోడల్ కార్యాలయంలో ఆపరేటర్‌గా ఉన్నాడు. రాష్ట్ర నోడల్ కార్యాలయం అధికారిక ఐడీ లను యాక్సెస్ చేయగలిగాడు. ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా ఉపయోగించడానికి రాష్ట్ర, జిల్లా నోడల్ కార్యాలయాల లను సృష్టించడానికి అతను దీనిని ఉపయోగించాడు.

ఇదిలావుంటే, మరో నిందితుడు షఫీక్ ఝలావర్‌కు పారిపోయాడు. ప్రస్తుతం అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. మొహమ్మద్ షాహిద్: భరత్‌పూర్ నివాసి అయిన షాహిద్, ల్యాండ్ డెవలప్‌మెంట్ బ్యాంక్‌లో పనిచేస్తున్నప్పుడు, అనర్హుల మోసపూరిత యాక్టివేషన్‌లో లాయక్‌తో పరిచయం ఏర్పడింది. నైరుతి ఢిల్లీ నివాసి సుభాష్ కశ్యప్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. పంజాబ్‌లోని జలంధర్ నివాసి రోహిత్ కుమార్.. వివిధ రాష్ట్రాల రైతు పథకాల క్లోన్ వెబ్‌సైట్‌లను సృష్టించడం వెనుక ప్రధాన సూత్రధారి. పంజాబ్‌లోని జలంధర్ నివాసి సందీప్ శర్మ క్లోన్ వెబ్‌సైట్ డెవలపర్ జలంధర్ నుండి అదుపులోకి తీసుకున్నారు. పంజాబ్‌లోని జలంధర్ నివాసి సునత్ శర్మ, రాజస్థాన్ ఖరా జిల్లా ఫలోడి నివాసి రమేష్ చంద్ర, రాజస్థాన్‌లోని దోస్సా జిల్లా నివాసి భాగ్‌చంద్ సైనీని పోలీసులు అరెస్ట్ చేసి కూపీ లాగుతున్నారు.

# అజార్ బ్యాటింగ్ పైనే రేవంత్ ఆశలు



హైదరాబాద్, అక్టోబరు 30, తెలంగాణలో జూబ్లీహిల్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడింది. సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవడానికి బీఆర్‌ఎస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. సత్తా చాటాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇక అధికారం కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్, ఎమ్మెల్సీ అజారుద్దీన్‌ను జూబ్లీహిల్స్ ఎన్నికల మైదానంలోకి దించబోతోంది. ఇందులో భాంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా అజారుద్దీన్‌ను మంత్రిని చేయాలని నిర్ణయించారు. రెండు రోజుల్లో అజార్‌తో మంత్రిగా ప్రమాణం చేయించి జూబ్లీహిల్స్ ఎన్నికల మైదానంలోకి దించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇటీవల ఢిల్లీకి వెళ్లి అధిష్టానం నుంచి ఇందుకు గ్రీన్‌సిగ్నల్ తెచ్చుకున్న ఆయన, ఉపఎన్నికలను కీలకమలుపు తిప్పబోతున్నారు. మాజీ క్రికెటర్‌గా జాతీయ గుర్తింపు కలిగిన అజార్ జూబ్లీహిల్స్‌లో మైనారిటీలతోపాటు యువతలో కూడా ప్రభావం చూపగల నాయకుడు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ అంతర్గత విభేదాలు ఆగిపోవడానికి, అలసిన కేడర్‌కు చైతన్యం తెచ్చేందుకు ఆయన ప్రవేశం దోహదపడవచ్చు. బీఆర్‌ఎస్ స్థానిక నేతలు ఇప్పటికే డిఫెన్సివ్ గేమ్‌లోకి వెళ్లినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అజార్ మంత్రిగా నియమితులైతే, ఆయన క్యాబినెట్ ప్రతినిధిగా నిర్వహించే ప్రాధాన్యత జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటర్లపై మానసిక ప్రభావం చూపడం ఖాయం. కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఈ సీటును ప్రతిష్టాత్మకంగా మార్చి, మైనారిటీల ఓటు ధోరణిని కాపాడే కదలికలతో ముందుకు వస్తోంది. ఇక బీఆర్‌ఎస్, బీజేపీ లెక్కల్లో ఈ క్రికెటర్ జూబ్లీహిల్స్ గ్రౌండ్‌లో ఎలా ఎదుర్కొంటాడు.. వారి ప్రచారాన్ని తనదైన శైలిలో ఎలా తిప్పకొడతాడు.. కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ యాదవ్‌ను ఎలా గెలిపిస్తాడన్న చర్చ జరుగుతోంది. అజార్ ప్రజాసభలు, ప్రచార శైలి, చర్చలలో కనిపించే సాఫ్ట్ టచ్ కాంగ్రెస్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచవచ్చు. తన ఖ్యాతి, మానవతా దృక్పథం కలగలిపిన ప్రచారంతో అజార్ గేమ్ మొనదేరితే ప్రతిపక్షాలు క్లీన్ బోల్డ్ అయ్యే అవకాశం ఉంది. లంగాణ క్యాబినెట్ విస్తరణలో అజహారుద్దీన్ కు చోటు లభిస్తుందని తెలుస్తోంది. కెప్టెన్ ఇటీవల జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. ఆ టికెట్ విషయంలో నవీన్ యాదవ్ కు ముఖ్యమంత్రి గట్టిగా నిర్ణయించుకున్న నేపథ్యంలో.. అత్యంత తెలివిగా అధిష్టానం వద్ద పావులు కదిపారు. ఆ తర్వాత అజహారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా మంత్రిని కూడా చేయబోతున్నారు. అతి త్వరలో అజహర్ మంత్రి కాబోతున్నారు. ఇదే విషయాన్ని రేవంత్ రెడ్డి అజహార్ కుమారుడితో చెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి వద్ద విద్య, హోం, క్రీడా శాఖలు ఉన్నాయి. అజహర్ స్వతహాగా క్రికెటర్ కాబట్టి అతడికి క్రీడా శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మొత్తంగా జూబ్లీహిల్స్‌ను తన ఖాతాలో వేసుకునేందుకు రేవంత్‌రెడ్డి వ్యూహం ఏమేరకు సక్సెస్ అవుతుంది. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తుందా.. గెలిస్తే ఎంత మెజారిటీ తెప్పిస్తుంది అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇందుకోసం నవంబర్ 14 వరకు వేచి చూడాల్సిందే.

## ఎంజీఎంలో ఏం జరుగుతోంది...

వరంగల్, అక్టోబరు 30, వైద్యులను ప్రాణదాతలు అని పిలుస్తుంటారు. కనిపించే దేవుళ్ళుగా రోగులు కొలుస్తుంటారు. అటువంటి గొప్ప పేరు ఉన్న వైద్యులు రోగులకు చికిత్స అందించి.. ఇంకా మంచి పేరు తెచ్చుకోవాల్సి ఉండగా.. చికిత్సను పక్కనపెట్టి దోపిడికి పాల్పడుతున్నారు. అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల విభాగంలో అతిపెద్దదైన ఎంజీఎం లో అవినీతి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల ఈ ఆసుపత్రిలో ఒకటే ఆక్సిజన్ సిలిండర్ ను ఇద్దరు చిన్నారులకు పెట్టడం చర్చకు దారి తీసింది. దీనిపై మీడియాలో ప్రముతంగా వార్తలు రావడంతో వైద్య శాఖ మంత్రి ఎంజీఎం పై చర్యలు తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే అందులో నిజం లేదని తర్వాత తేలింది.. ఇటీవల ఎంజీఎం లో రోగులపై సెక్యూరిటీ గార్డ్ లు దాడి చేశారు. ఆ దాడికి సంబంధించిన దృశ్యాలు కూడా మీడియాలో విపరీతంగా కనిపించాయి. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం.. మీడియాలో ప్రముఖంగా రావడంతో ఎంజీఎం సూపరిండెండెంట్ పై చర్యలు తీసుకున్నది. ఈ సంఘటన తర్వాత ఎంజిఎం లో ఓ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఎంజీఎం లో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల రెండు కోట్ల నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఆరోగ్యశ్రీ నిధులు స్వాహా కావడంతోపాటు టెండర్లు వేయకుండానే స్టేషనరీ కొనుగోలు చేసినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఆస్పత్రి వర్గాలలో చర్చకు దారితీస్తోంది. ఎంజీఎం లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల్లో ఒకరు ఈ అవినీతి వ్యవహారాన్ని మీడియాకు లిక్ చేసినట్టు తెలుస్తోంది. ఓ వర్గం ఎంజీఎంలో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తోందని.. పై అండలు చూసుకుని అడ్డగోలుగా దోపిడీ చేస్తోందని మరో వర్గం ఆరోపిస్తోంది. మరో వర్గానికి చెందిన ఉన్నతాధికారి మీడియాకు లింకులు ఇవ్వడంతో ఈ వ్యవహారం బయటికి వచ్చింది. ఈ కుంభకోణంపై విజిలెన్స్ విచారణ చేపడితే నిజాలు బయటపడతాయని తెలుస్తోంది. ఎంజీఎం కొత్త బాస్ దీనిపై దృష్టి పెడితే బాగుంటుందని రోగులు అంటున్నారు. ఇటీవల కాలంలో సెక్యూరిటీ గార్డులు కూడా రోగులపై దాష్టీకాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెక్యూరిటీ గార్డులు పై అండదండలు తీసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని విమర్శలున్నాయి.. కొత్త బాస్ సెక్యూరిటీ గార్డుల వ్యవహార శైలి పట్ల దృష్టి సారించాలని.. వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు. వైద్య సేవల విషయంలో పారదర్శకతను పెంపొందించాలని కోరుతున్నారు.

# ప్రతి డివిజన్ కో మంత్రి

## సర్వశక్తులు ఒడ్డుతున్న కాంగ్రెస్

హైదరాబాద్, అక్టోబరు 30, జూబ్లీహిల్స్‌ను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతోపాటు కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇతర సీనియర్లలను నియోజకవర్గంలో మోహరించింది. హైదరాబాద్‌లో జరిగే రెండో ఉప ఎన్నికలోనూ పాగా వేయాలనే పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ప్రచారంలో వేగం పెంచింది. ఇప్పటికే కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలుపొందిన కాంగ్రెస్, ఇప్పుడు జూబ్లీహిల్స్ సైతం తన ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నది. ఇందుకు గల్లీకో లీడర్, డివిజన్‌కో ఇద్దరు మంత్రులకు ఇన్‌చార్జ్‌లుగా నియమించింది. 200 ఓట్లకు ఒకరికి బాధ్యతల ను కూడా అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు, బైక్ ర్యాలీలలో సీఎం పాల్గొననున్నారు. అధ్యక్షు డు మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్, పార్టీ సీని యర్లు జూబ్లీహిల్స్‌పై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఇంటలిజెన్స్‌తోపాటు ప్రైవేట్‌గా కూడా ఎప్పటికప్పుడు సర్వేలు నిర్వహిస్తున్నారు. ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారు. పోలింగ్ రోజు వరకు అప్రమత్తంగా ఉండి.. పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించుకునేందుకు బీసీ వాదాన్ని కూడా ముందుకు తీసు కొస్తున్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్లుగా ఉన్న పాలమూరు జిల్లా వాసులతో సమావేశం నిర్వహించి కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కోరారు.

ప్రచార అస్త్రాలుగా అభివృద్ధి, సంక్షేమం..

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నెల రోజుల క్రితమే ముగ్గురు మంత్రులు తుమ్మ ల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిని ఇన్‌చార్జ్‌లుగా నియమించిన విషయం తెలిసిందే. వీరు నియో జకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నా రు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సం క్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నా రు. ఇప్పుడు ఏకంగా ప్రతి డివిజన్‌కు ఇద్దరు మంత్రులను ఇన్‌చార్జ్‌లుగా నియమించడం ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌పై ప్రతిపక్ష బీఆర్‌ఎస్, బీజేపీలు చేస్తున్న ఆరోపణలను పార్టీ నేతలు తిప్పికొడుతూ ప్రచారహోరును పెంచుతున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విషయంలో గులాబీ నేతలు సెంటిమెంట్‌ను ప్లే చేస్తుండగా, అందుకు ధీటుగా కాంగ్రెస్ నేత లు బీసీ కార్డును తెరపైకి తీసుకొస్తున్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ నియోజకవర్గానికి చేసిందేమిలేదనే విమర్శలతో ముందుకెళు తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున, ఇక్కడ పార్టీ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, ఆయా డివిజన్లలో పేరుకుపోయిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు.

డివిజన్లవారీగా మంత్రులు

నియోజకవర్గ బాధ్యతలను ఇప్పటికే ముగ్గురు మంత్రులకు అప్పజెప్పిన కాం గ్రెస్ పార్టీ, ఇక ఒక్కో డివిజన్‌కు ఇద్దరు మంత్రులను ఇన్‌చార్జ్‌లుగా నియమించింది. రహమత్‌నగర్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బోరబండకు సీతక్క, ఎంపీ మల్లు రవి, వెంగల్‌రావునగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, సోమాజిగూడకు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, షేక్ పేటకు కొండా సురేఖ, వివేక్, ఎర్రగడ్డకు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, యూసుఫ్‌గూడకు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతలు అప్పగించారు.

వీరితో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ సీనియర్లు, ఇతర నాయకులు నియోజకవర్గవ్యాప్తంగా పాదయాత్రలు, ఇంటింటి ప్రచారాలు చేస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు.

# కాలం చెల్లిపోతున్న కాంగ్రెస్ గ్యారంటీలు

హైదరాబాద్, అక్టోబరు 30, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయంలో ఐదు గ్యారంటీలు కీలక పాత్ర పోషించాయి. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పి ఇక్కడ కూడా అవే హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన రోజే ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. తర్వాత రూ. రెండు లక్షల రుణమాఫీని అమలు చేశారు.

దానిపైనా విమర్శలు ఉన్నాయి. ఇక ఎలాంటి గ్యారంటీని అమలు చేయలేదు. సమీప కాలంలో అమలు చేస్తామని కూడా చెప్పలేకపోతున్నారు. దీంతో ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ' గ్యారంటీలు' హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. 025 అక్టోబర్ నాటికి, ఈ హామీల్లో కీలకమైనవి అమలు కావడం లేదు. బడ్జెట్ 2025-26లో రూ.56,084 కోట్లు ఈ గ్యారంటీలకు కేటాయించినప్పటికీ, పూర్తి అమలు లేకపోవడంపై ఃఖీ, ఃఏఖలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. కాంగ్రెస్ మేనిఫెస్టో 'అభయ హస్తం'లో ప్రకటించిన గ్యారంటీల్లో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం ఉన్నాయి. ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. కానీ లబ్దిదారులు ఎంత మంది ఉన్నారో ఇప్పటి వరకూ ప్రకటించలేదు. రూ. 2 లక్షల రుణమాఫీకి రూ.20,617 కోట్లు ఖర్చు చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. మహిళలకు ఖీఅ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలవుతోంది.

ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల సహాయం చాలా కొద్ది మందికి ఇచ్చారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 నెలవారీ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఆ పథకం అమలు గురించి ఆలోచిండం లేదు. విద్యార్థులకు విద్యా భరోసా కార్డు (రూ.5 లక్షలు), ఉద్యోగ శిక్షణకు రూ.4,000 స్టైపెండ్ అమలు కాలేదు చేయూత పథకం కింద సామాజిక పెన్షన్లు పేదలకు రూ.4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. సామాజిక సంక్షేమం, విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం, మహిళలు, యువత వంటి విభాగాల్లో చాలా హామీలు మేనిఫెస్టోలో 'బంగారు తెలంగాణ'కు సంబంధించి, ముఖ్యంగా మహిళలు, పెళ్లి, బంగారం సహాయం వంటి 'బంగారుతల్లి ' వంటి స్కీమ్‌లు ఉన్నాయి. పేద కుటుంబాల్లో కలిగిన బాలికలకు పెళ్లికి 10ఱ బంగారం + రూ.1 లక్ష సహాయం ఇస్తామన్నారు. అంబేద్కర్ అభయ హస్తం కింద ూఅ/ూు కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని చెప్పారు. రెండేళ్లుఅవుతున్నా.. ఇప్పటికీ అమలు చేయడం లేదు. గ్యారంటీలతో పాటు ఇంకా చాలా హామీలు ఇచ్చారు. కళ్యాణమస్తు కింద .. తులం బంగారం ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. కానీ ఇవ్వడం లేదు.

పేదలు ఎదురు చూసే అత్యంత ముఖ్యమైన పథకం.. పెన్షన్లు. ఏపీలో పెన్షన్లు పెంచడంతో తమకూ పెంచుతారని చాలా మంది ఎదురు చూస్తున్నారు. మహిళలకు ఇస్తామన్న రెండున్నర వేలు.. అలాగే ఆటోడ్రైవర్లకు సాయం వంటివి నేరుగా పేదలకు లింక్ అయి ఉన్నాయి. ఇతర పథకాల విషయంలో ఏమో కానీ వీటి అమలు కోసం.. వారు ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల పాలన విజయవంతం అయిందని సంబరాలు చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. కానీ ఇలాంటి కీలక పథకాల అమలు విషయం ఈ సంబరాల్లో కచ్చితంగా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

# గరం...గరంగా పాలకుర్తి పాలిటిక్స్

వరంగల్, అక్టోబరు 30, ఎర్రబెల్లిని ఓడించి యశస్వినీరెడ్డికి పట్టం కట్టిన పాలకుర్తి. పాలకుర్తి నియోజకవర్గంలో పాలిటిక్స్ గరం గరంగా నడుస్తున్నాయి. అధికార? ప్రతిపక్ష పార్టీల మధ్య జరగాల్సిన పోటాపోటీ రాజకీయాలు స్వంత పార్టీలోనే జరుగుతున్నాయి. అధికార హస్తం పార్టీ నేతలు రెండుగా చీలిపోయి ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారట. దీంతో నియోజకవర్గ అభివృద్ధి మాట పట్టించుకునేవారు లేరని స్థానికులు అసంతృప్తికి లోనవుతున్నారట. ఎర్రబెల్లిని ఓడించి యశస్వినీ రెడ్డికి పట్టం కట్టిన పాలకుర్తి ప్రజలు సంక్షేమం, అభివృద్ధిలో నియోజకవర్గం దూసుకుపోతుందని భావించారట. ఝాన్సీ రెడ్డి, యశస్వినీ రెడ్డిలు రాజకీయాలకు కొత్త కావడంతో?. పార్టీలను పక్కనబెట్టి డెవలప్మెంట్ పైనే దృష్టి పెడతారని ఆశపడ్డారట. అయితే ఇప్పుడు తమ పరిస్తితి పెనం నుండి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన చెందుతున్నారట. సొంత నిధులు ఖర్చు పెట్టైనా అభివృద్ధి చేస్తామని హామీలు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆమె అత్త ఝాన్సీ రెడ్డి నియోజకవర్గాన్ని మోడల్ గా నిలుపుతామని ప్రజలకు ప్రామిస్ చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను సొంత నిధులు ఖర్చు పెట్టైనా పూర్తి చేస్తామని హామీల వర్షం గుప్పించారు. కానీ నెలల గడుస్తున్న కొద్దీ?మాటలు తప్ప, అభివృద్ధి బాటలు కనిపించట్లేదట. నియోజకవర్గంలో అభివృద్ధి జరగట్లేదని స్వంత పార్టీ నేతలే తమ ఎమ్మెల్యేపై మండిపడుతున్నారట. కొంతమంది నేతలు ధైర్యం చేసి ప్రజలకిచ్చిన హామీల మాటేమిటని అడిగితే?. పార్టీ నుండి వెలివేసి..మాతో పెట్టుకుంటే నిప్పుతో పెట్టుకున్నట్లే అంటూ సినిమా డైలాగులు చెప్తున్నారట. గోదాంల నిర్మాణాలపై కాంగ్రెస్ నాయుకుడు ఫైర్. ప్రస్తుతం దేవరుప్పుల మండలంలో 5కోట్ల రూపాయల నిధులతో గోదాంల నిర్మాణానికి ప్రభుత్వం సంకల్పించింది. అయితే ప్రభుత్వ స్థలంలో అందరికీ అందుబాటులో ఉండే చోట నిర్మాణాలు చేయాలని సొంత పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. దేవరుప్పుల శివారులోని మనుపాడ్ గుట్టలను తొలగించి గోదాంల నిర్మాణం చేయాలని కొందరు నేతలు సూచిస్తున్నారు. అయితే పర్యావరణానికి హాని జరిగేలా?గుట్టలను తొలగిస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ నాయకుడు పెద్ది కృష్ణమూర్తి ఫైర్ అయ్యారు. దీంతో ఆగ్రహానికి లోనైన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మరో సినిమా డైలాగ్ అందుకున్నారట. గ్రామస్తుల నిర్ణయం చెప్తే?ఈ డైలాగులు ఏంటని కాంగ్రెస్ శ్రేణులే విస్తుపోయారట. ప్రజల సంక్షేమం కోసం మాట్లాడితే వార్నింగ్ ఇస్తున్న అత్త ఝాన్సీ. గత కొద్ది నెలలుగా నియోజకవర్గ వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలని నిరసనలు జరుగుతున్నాయి. ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్రూంలు పంపిణీ చేయాలని కొంతమంది హస్తం పార్టీ నేతలే పట్టుబడుతున్నారట. ఇలా ప్రజల సంక్షేమం కోసం ఆలోచించి మాట్లాడితే?. తమతో పెట్టుకుంటే నిప్పుతో పెట్టుకున్నట్లే అంటూ తమ చుట్టూ ఉన్న నేతలకే వార్నింగ్స్ ఇస్తున్నారట ఎమ్మెల్యే అత్త ఝాన్సీ రెడ్డి. అభివృద్ధిని పట్టించుకోవడం లేదని స్థానికుల అసంతృప్తి. నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్ల పరిస్తితి అధ్వాన్నంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఖమ్మం హైవే ప్రతిరోజూ ప్రమాదాలతో రక్తసిక్తంగా మారుతోంది. సమస్యలు చెప్పుకుంటే మళ్ళీ సినిమా డైలాగులు చెప్తారేమోనని సైలెంట్ గా బాధలు అనుభవిస్తున్నారట నియోజకవర్గ ప్రజలు. రాజకీయాలకు అతీతంగా తమ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎర్రబెల్లిని ఓడిస్తే? అభివృద్ధి సంక్షేమం దేవుడెరుగు సమస్యలు చెప్పుకుంటే రీసౌండ్ లో డైలాగులు వినాల్సి వస్తుందని లోలోపలే మదన పడుతున్నారట పాలకుర్తి ప్రజలు. అభివృద్ధిలో దూసుకెళ్తామనుకున్న ఆశలన్నీ అడియాసలైనట్లేనని తలలు పట్టుకుంటున్నారట నాయకులు.

# ఎమ్మెల్యేగా నేను ఫెయిల్

## కలకలం రేపుతున్న కామారెడ్డి ఓఎం కామెంట్స్

నిజామాబాద్, అక్టోబరు 30, 2023 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అందరినీ ఆకర్షించిన నియోజకవర్గం కామారెడ్డి. ఈ నియోజకవర్గంలో కేసీఆర్, రేవంత్ రెడ్డి పోటీ చేశారు. బిజెపి నుంచి కాటిపల్లి వెంకటరమణారెడ్డి పోటీ చేశారు. వాస్తవానికి ఈ నియోజకవర్గంలో కెసిఆర్ గెలుస్తారని అందరూ అనుకున్నారు. కెసిఆర్ అనుకూల మీడియా కూడా ఇదేవిధంగా మాట్లాడింది. గజ్వేల్, కామారెడ్డిలో కేసీఆర్ గెలవడం ఖాయమని స్వీయ కథనాలను రాసింది. కానీ ఫలితం అందుకు విరుద్ధంగా వచ్చింది.కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించి, రేవంత్ రెడ్డి ని ఓడించి విజయం సాధించారు కాటిపల్లి వెంకటరమణారెడ్డి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో పరిస్థితి ఒక విధంగా ఉంటే.. తన నియోజకవర్గంలో మరో విధంగా ఉందని నిరూపించారు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి. ఎన్నికల సమయంలో కామారెడ్డి నియోజకవర్గంలో సొంత మేనిఫెస్టోను విడుదల చేశారు వెంకటరమణ రెడ్డి. ఏకంగా 150 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తామని.. ఆయన అందులో పేర్కొన్నారు. పైగా కామారెడ్డి పట్టణానికి చెందిన వ్యక్తి కావడంతో అక్కడి ప్రజలు స్థానికుడు.. సేవా తత్పరుడు.. ఎటువంటి వివాదాలు లేని వ్యక్తి కావడంతో వెంకటరమణారెడ్డికి జై కొట్టారు. తమ వాడిగా ఆయనను గెలిపించుకున్నారు. గులాబీ పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ తాయిలాలు ఇచ్చినప్పటికీ వెంకటరమణారెడ్డికి అక్కడి ప్రజలు జై కొట్టారంటే ఆయన స్థాయి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.ఇటీవల కామారెడ్డి ప్రాంతంలో విపరీతంగా వరదలు చోటుచేసుకున్నాయి. ఆ సమయంలో వెంకట రమణారెడ్డి పై కొన్ని మీడియా సంస్థలు కావాలని వ్యతిరేక కథనాలను రూపొందించాయి. అయినప్పటికీ వెంకటరమణారెడ్డి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. బాధితులకు అండగా ఉంటామని మాట ఇచ్చారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసరాలు అందించారు. అయితే ఇప్పుడు వెంకటరమణారెడ్డికి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహించిన ఇంటర్వ్యూలో వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.. ఈ క్రమంలో తనకు తాను నాయకుడిగా సున్నా మార్కులు వేసుకుంటున్నారని.. నియోజకవర్గ అభివృద్ధికి ఏమీ చేయలేదని వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. దీని వెనుక ఉన్న అనేక కారణాలను ఆయన విశ్లేషించారు. అయితే గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా మాత్రం వెంకట రమణారెడ్డి మాట్లాడిన ఆ ఒక్క మాటను మాత్రమే ఎడిట్ చేసి తనకు అనుకూలంగా వాడుకుంటున్నది. కామారెడ్డి లో కెసిఆర్ ను వెంకటరమణారెడ్డి ఓడించడంతో.. దానిని మనసులో పెట్టుకొని నెగటివ్ ప్రచారం చేస్తోంది. ఇదే సమయంలో కాషాయ పార్టీ నాయకులు కూడా గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియాకు గట్టి కౌంటర్ ఇస్తున్నారు. మొత్తానికి గులాబీ పార్టీ సోషల్ మీడియా ఎన్ని రకాలుగా దిగజారాలో.. అన్ని రకాలుగా దిగజారుతోంది. నాయకుల మీద వ్యక్తిగత విష ప్రచారం చేయడంలో ఆ పార్టీ సోషల్ మీడియా ఇటీవల మరింత బరితెగించిందని కమలం పార్టీ నాయకులు అంటున్నారు.

# కిస్తీ కట్టలేక... ఆటోల అమ్మకం...

నిజామాబాద్, అక్టోబరు 30, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడంతో మహిళలు బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. దీంతో ఆటోవాలాలు అవస్థలు పడుతున్నారు. మహిళా ప్రయాణికులు లేక ఆటోలు వెలవెల బోతున్నాయి. కేవలం పురుషులు మాత్రమే ఆటోలలో ప్రయాణం చేస్తున్నాడంతో ఆటోవాలాలకు భారీగా గిరాకీ తగ్గింది. గతంలో ఎక్కడ చూసినా ఆటోలల్లో మహిళలు కనిపించేవారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో మహిళలు ప్రయాణం చేసేందుకు ప్రభుత్వ ఆర్టీసీ బస్సుల లో ప్రయాణం చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఆటోవాలా ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ఫైనాన్సులలో తెచ్చుకున్న వారు ఫైనాన్స్ కిస్తీలు చెల్లించక ఆటోలను అమ్ముకుంటున్నారు. మరికొందరు కుటుంబ పోషణ భారంగా మారడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ప్రభుత్వం ఆటోవాలాలకు నెలసరిగా పింఛన్ సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన అమలు చేయడం లేదు. ఉపాధి దెబ్బ తినడంతో ఆటోవాలాలు అవస్థలు పడుతున్నారు. గులాబీ పార్టీ ప్రభుత్వ హాయంలో రుయ్యి.. రుయ్యున తిరిగే ఆటోల స్పీడుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో బ్రేక్ పడింది. దినమంతా కిటకిటలాడే ఆటో స్టాండ్ లలో ప్రయాణికుల జాడే కనిపించకుండా పోయింది.మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తేవడంతో ఆటోవాలాల ఆదాయానికి గండి పడింది. పొద్దంతా అడ్డాలో కూసున్న.. సంపాదన మాత్రం సున్నా గా మారింది. తెలంగాణలో ఆటో రిక్షా కార్మికుల పరిస్థితి ఇలా ఉంటే, ఆంధ్రప్రదేశ్లో మాత్రం అక్కడి ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రతి ఆటో రిక్షా కార్మికుడికి 15వేల రూపాయల చొప్పున వారి వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు ప్రకటించడం పై ఇక్కడి ఆటో రిక్షా సంఘాల్లో ఆందోళన మొదలైంది.తమ కూడా ఆంధ్రాలో ఇస్తున్నట్లుగా తెలంగాణ ఆటో రిక్షా కార్మికులకు దీపావళి కానుక అందించాలంటూ వారి నుండి డిమాండ్ తెరపైకి వస్తుంది. కాగా, గతంలో ఆటోలు మహిళలతోనే నిండుగా కనిపించేవి. ప్రస్తుతం మహిళా ప్రయాణికులు అందరూ ఆధార్ కార్డుతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తుండడం వల్ల ఆటోలలో మహిళల సందడి లేకుండా ఉంది. నిజానికి పల్లె నుండి పట్టణానికి రావాలన్న, పట్టణవాసులు మార్కెట్లో ఏదైనా ఖరీదు చేయాలన్న ఆటోలను మహిళల ఆశ్రయించే పరిస్థితి ఉండేది.దీంతో ఆటోవాలాలు రోజుకు 1000 నుండి 1500 రూపాయల వరకు సంపాదించుకునేవారు. ఆర్టీసీ బస్టాండ్ ల ముందు ఆటో అడ్డాలు ఉండటం వల్ల ప్రయాణికులు దూర ప్రాంతాల నుండి వచ్చిన, సమీపంలో ఉన్న పల్లెలకు వెళ్లాలన్న ఆటోలోనే ప్రయాణం చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సులను మాత్రమే ఆశ్రయిస్తున్నారు. చివరకు పట్టణంలోని మార్కెట్ కు వెళ్లాలన్న బస్సులోనే ప్రయాణం సాగిస్తున్నారు.దీనివల్ల ఆటోవాలాలకు గిరాకీ లేక ఆదాయం పూర్తిగా సన్నగిల్లింది. చదువుకున్న, చదువుకోకపోయినా డ్రైవింగ్ శిక్షణ పొంది ఆటోలను కొనుగోలు చేసి జీవనం సాగించేవారు. నెలసరికిస్తులతో ఆటోలను కొనుగోలు చేసి నడుపుకుంటూ క్రమంగా బాకీ ని తీర్చుకుని అవకాశం వారికి ఉండేది. ఆటో నడవకపోగా, ఆశించినంతగా ఆదాయం సమకూరకపోవడంతో వాహన బాకీ ని తీర్చలేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది.నెలసరి కిస్తూ కట్టలేదని ఫైనాన్స్ యజమానులు ఆటోలను లాకెళ్లే పరిస్థితి దాపురించింది. ఇటు ఆటో లేక, చేతినిండా పని లేక ఇంతకాలం హాయిగా బతికిన ఆటోవాలాల జీవనం దుర్భరంగా మారింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వేలకొలది ఆటోలు నడుస్తున్నాయి. చాలా కుటుంబాలు ఆటో డ్రైవింగ్ పై ఆధారపడి ఉన్నాయి. ఉచిత ప్రయాణం పేరిట మహిళా ప్రయాణికులకు ప్రభుత్వం సానుకూల ధోరణితో వివరించినప్పటికీ, చర్య ప్రభావం ఆటోవాలాల బ్రతుకులపై పడింది.పొద్దంతా అడ్డాలో కూర్చుండి నిరీక్షించిన కేవలం 200 నుండి 500 వరకు కూడా సంపాదించలేకపోతున్నామని ఆటోవాలాలు ఆందోళన చెందుతున్నారు. పాలకులు ఆటోవాలాల విషయంలో ఆలోచించాల్సిన అవసరం ఉందంటూ మేధావులు పేర్కొంటున్నారు. మహిళలకు లాభం చేసి.. ఆటో రిక్షా వాళ్లకు నష్టం చేయడం ఎంత మటుకు సమంజసం అన్న వాదన సైతం వినిపిస్తోంది. ఆటో రిక్షా వారి జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారికి కూడా తగు న్యాయం చేస్తే బాగుంటుందన్న డిమాండ్ తెరపైకి వస్తుంది.

అప్పు కట్టలేక ఆటో అమ్ముకున్న

ఆటో రిక్షాకు గిరాకీ లేక, ఆశించిన విధంగా ఆదాయం రాక అప్పు కట్టేందుకు ఆటో అమ్ముకునే పరిస్థితి దాపురించిందని బాన్సువాడ ఆటో డ్రైవర్ మౌలా ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో అమ్ముకొని జీవనోపాధి కోసం వెతికి పరిస్థితి ఏర్పడిందని వాపోయాడు. ఉచిత ప్రయాణం అమల్లోకి రాకముందు రోజువారీగా 1000 నుండి 1500 రూపాయలు ఆటో నడుపుకుంటూ సంపాదించే వాడినని, ప్రస్తుతం ఆటో నడవకపోవడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆందోళన చెందాడు. పాలకులు ఆటో రిక్షా వారి బతుకులపై కూడా ఆలోచించి వారి మేలు కోసం తక్షణ చర్యలు చేపట్టాలని మౌలా డిమాండ్ చేశారు. తనే కాకుండా అడ్డాలో ఉన్న చాలామంది ఆటో డ్రైవర్ల పరిస్థితి కూడా దయనీయంగా ఉందన్నారు. ప్రతి డ్రైవర్ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కాలం వెళ్ళదీస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ఉచిత ప్రయాణం పేరిట పథకాన్ని అమల్లోకి తీసుకు రావడంతో తమ బతుకులు రోడ్డున పడ్డాయని, మహిళలకు లాభం చేకూర్చి పాలకులు ఆటో డ్రైవర్ల బతుకులను దయనీయంగా తయారు చేశారని బాన్సువాడ ఆటో డ్రైవర్ దత్తు ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడ్డ డీజిల్ ఖర్చు ఫోను 200 కు పైన మిగలడం లేదని వాపోయాడు. 200 రూపాయలతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని దిగులు వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లకు కూడా ప్రభుత్వం ప్రతినెల పెన్షన్ రూపంలో అందించినట్లయితే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశాడు. ఏదేమైపోయినప్పటికీ మహాలక్ష్మి పథకం ఆటో డ్రైవర్ల కలలను కల్లలు చేసింది. పిల్లాపాపలతో హాయిగా సాగిపోతున్న వారి కుటుంబాలను ఆర్థికంగా చిన్న భిన్నం చేసిందని చెప్పవచ్చు.పిల్లలను చదువుపించుకోలేక, వారి బాగోగులు చూడలేక ఆటో డ్రైవర్లు అపసోపాలు పడే పరిస్థితి నెలకొంది. ఆటో రిక్షా అనే సర్వస్వం అని నమ్మిన వారికి పాలకులు తీసుకున్న నిర్ణయం ఆటో వా లాల ఆదాయానికి భారీగా గండి కొట్టిందని చెప్పవచ్చు. ఆటో రిక్షా కార్మికుల విషయంలో ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న భావన మేధావుల్లో వ్యక్తం అవుతుంది.

## భారత దేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధాని ఇందిరా గాంధీ

### -నేడు ఆమె వర్ధంతి



భారతదేశ ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ. ఆమె జనవరి 1966 నుండి మార్చి 1977 వరకు మళ్ళీ జనవరి 1980 నుండి అక్టోబర్ 1984లో ఆమె హత్య వరకు భారత ప్రధానమంత్రిగా పనిచేశారు. “భారతదేశ ఉక్కు మహిళ”గా ప్రసిద్ధి చెందిన ఇందిరా బ్యాంకుల జాతీయీకరణ మరియు రాజకుటుంబాల ప్రైవేట్ పర్సులను రద్దు చేసినందుకు ఘనత పొందింది.ఇందిరా ప్రియదర్శినీ గాంధీ భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రూ కి మొదటి సారి ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు ప్రధానమంత్రికి సెక్రటరీగా జీతం లేకుండా పనిచేసింది. 1964 సంవత్సరములో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు రాష్ట్రపతిచేత ఎన్నిక చేయబడింది. లాల్ బహదుర్ శాస్త్రిగారి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా పనిచేసింది.ఉన్నత రాజకీయ కుటుంబంలో సంయుక్త రాష్ట్రాలు (యునైటెడ్ ప్రావిన్సెస్) (ప్రస్తుతపు ఉత్తర ప్రదేశ్)లోని మొఘల్ సరాయ్ లో జన్మించిన ఇందిర సహజంగానే రాజకీయవాదిగా ఎదిగి దేశ రాజకీయాలలో ప్రముఖ స్థానం ఆక్రమించింది. భారతదేశ ప్రప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. 1917 -11-19న అలహాబాదులో కాశ్మీర బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినది. తల్లి కమలామనెహ్రూ, తండ్రి జవహర్ లాల్ నెహ్రూ. ఈమెకి ప్రియదర్శని అని నామాంతరం కలదు. బాల చరఖా సంఘాన్ని స్థాపించినది. 1942-3-26న ఫిరోజ్ గాంధీతో వివాహం జరిగింది.తరువాత ఇందిరాగాంధీగా మారింది. 1944-8-20న రాజీవ్ గాంధీ, 1946-12-14న సంజయ్ గాంధీలకు జన్మనిచ్చింది.1955లో కాంగ్రెసులో చేరింది.1955లోనే అఖిలభారత కాంగ్రెసుకి అధ్యక్షురాలుగా ఎన్నికైనది.1966-01-10న ప్రధాని లాల్ బహదూర్ మరణంతో ఆ స్థానానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగా ఎన్నికైనది.1966-01-24న భారతప్రధానిగా ఎన్నికై అతిచిన్నవయసులో తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టింది. 1967-03-13న కాంగ్రెసుపార్టీ నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికై, ప్రధానిగా 2వసారి ప్రమాణస్వీకారం చేసింది.తన పాలనలో గోల్డ్ కంట్రోల్ ను ఎత్తివేసింది. 1971లో 19 బ్యాంకులను జాతీయం చేసింది. 1971-03-18న ఎన్నికల్లో గెలిపొంది, 3వసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసింది.గరీబీ హటావో అనే నినాదంతో దేశప్రజలని ఉత్తేజపరిచింది. 1971లో పాకిస్తానుతో యుద్ధం జరగగా, ఓడించింది. 1971లో బంగ్లాదేశంని ఏర్పరిచినది. 1973 మేలో సముద్రంలోని తైలనిక్షేపాలను వెలికితీసే సాగర్ సామ్రాట్ ని ఏర్పాటుచేసింది.ఈమె హయంలో రాజస్థానలోని ఫోఖ్రాన్ వద్ద భూగర్భ అణుపేలుడు ప్రయోగం జరిపింది.1975-04-19న తొలిసారిగా కృత్రిమ ఉపగ్రహమైన ఆర్యభట్ట ప్రయోగం ఈమె హయంలో జరిగింది. సిక్కిలను భారతదేశంలో అంతర్భాగం చేసింది. రాజభరణాల రద్దు చేసింది.1975-06-25న దేశంలో అత్యవసరపరిస్థితి విధించినది.1980-01-14న 4వసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసింది.ఈమె హయంలో ఆలీనోద్యమం కొత్తరూపు సంతరించుకుంది.1983లో కామన్వెల్త్ ప్రధానుల సభను నిర్వహించినది. సిక్కుల పవిత్రదేవాలయం స్వర్ణమందిరాన్ని నివాసం చేసుకొని మారణకాండ సాగించిన ఉగ్రవాది బింద్రెన్ వాలా. బింద్రెన్ వాలాపై దాడికోసం స్వర్ణదేవాలయంలోకి సైన్యాన్ని పంపించి, ఆ దాడిలో అతడితోపాటు అతడి అనుచరులు మరణించారు. ఈ దాడియే ఆపరేషన్ బ్లూస్టార్ గా ప్రసిద్ధిగాంచినది. ఈమె ఆర్థిక కార్యక్రమంపై 20సూత్రాలని కూడా అమలుపరిచింది. 1984-10-31న ఉదయం 9గంటల16నిమిషాలకి ఈమెను ఈమె అంగరక్షకులే కాల్చగా, స్వంతయింటిలోనే మరణించింది. ఈమె సమాధి నిర్మించిన ప్రదేశానికి శక్తిస్థల్ అని పేరుపెట్టారు. ది ఇయర్స్ ఆఫ్ ఛాలెంజ్ 1966-1969,ది ఇయర్స్ ఆఫ్ ఎన్డీవర్ 1969-1972,ఇండియా 1975 మొదలగు పుస్తకాలు రచించింది. 1953లో ఈమె సేవలకు అమెరికా వారిచే మదర్స్ అవార్డ్, 1960లో ఏల్ యూనివర్సిటీ వారిచే హొలెండ్ మెమొరియల్ అవార్డ్, 1965లో ఇటాలియన్ ఇసబెల్లా డిఎస్టె అవార్డులు వరించాయి. 1967,1968లల్లో రెండుసార్లు ఈమెని ఫ్రెంచ్ ప్రజలు ,,మిక్కిలి అభిమాని పాత్రురాలైన నాయకురాలుగా ఎన్నుకున్నారు. అమెరికావారి గ్యాలప్ పోల్ లో ప్రపంచాభిమానిగా ఈమె యావత్ ప్రపంచప్రజల అభిమానాన్ని పొందింది. అక్టోబరు 31న ఈమె వర్ధంతిని జాతీయసమైక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 16 సంవత్సరాలపాటు ప్రధాన మంత్రిగా దేశాన్ని పరిపాలించింది. ప్రధానంగా ఈమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్ తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొందిననూ 1975 నాటి అత్యవసర పరిస్థితి, స్వర్ణ దేవాలయం లో ఆపరేషన్ బ్లూస్టార్ వంటి వివాదాస్పద నిర్ణయాలవల్ల తీవ్ర విమర్శల పాలైంది. చివరకు బ్లూస్టార్ చర్య పర్యవసానంగా ఆమె తన అంగరక్షకుల తుపాకి గుళ్ళకు బలైంది.

# అవనిగడ్డలో పవన్ కళ్యాణ్ పర్యటన






అవనిగడ్డ కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం పర్యటించారు. కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో నేలకొరిగిన వరి పైరు పరిశీలించారు. అవనిగడ్డ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తుఫాన్ ప్రభావ దృశ్యాలతో కూడిన ఫోటో ఎక్సిబిషన్ పరిశీలించారు. పవన్ కళ్యాణ్ తో కలసి పర్యటనలో జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డికె బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్తిలో దారుణం

## అర్ధరాత్రి యువకుడిపై కత్తులతో దాడి.. హత్య

హైదరాబాద్ బండ్ల గూడ పోలీసు పరిధిలోని ఘౌస్నగర్లో బుధవారం అర్ధరాత్రి ఒక పాన్షాప్ యజమాని మొహ్సిన్ (35) ను గుర్తు తెలియని నలుగురు దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేశారు. సమాచారం అందుకున్న బండ్లగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత విభేదాలు, వ్యాపార వివాదం లేదా పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## వెంగళరావు నగర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ప్రచారం

హైదరాబాద్ బి.ఆర్.ఎస్. జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గురువారం వెంగళరావు నగర్ డివిజన్ కళ్యాణ్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాగంటి సునీతకు మద్దతుగా ప్రచారంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్, తుల ఉమ, మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమష్టిగా మండల అభివృద్ధికి కృషి చేద్దాం

## పిచ్చాటూరులో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు



అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి గా మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.గురువారం ఉదయం పిచ్చాటూరు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తో ఎమ్మెల్యే సమీక్షించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా మండలంలోని పంచాయితీలకు రూ.20 లక్షలు చొప్పున మంజూరైన నిధులు, చేపట్టదలచిన పనులు వివరాలను ఎంపీడీఓ మహమ్మద్ రఫీ ద్వారా ఆరా తీశారు.ప్రస్తుతం నిధులు విడుదలైన వేలూరు, నీరువాయి పంచాయతీలలో త్వరిత గతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.అలాగే ఎస్సీ, ఎస్టీ కాలనీల స్మశానాలలో నిర్మించిన, నిర్మించనున్న బోర్ల వివరాలను ఇంజనీరింగ అధికారుల ద్వారా ఎమ్మెల్యే ఆరా తీశారు.అనంతరం ఎస్ ఎస్ బి పేటలో పేదలకు అందించనున్న భూమి పట్టా జాబితా పై తహాశీల్దారు సుబ్రమణ్యం ద్వారా ఆరా తీశారు.వీటితో పాటు మండలంలోని ఇల్లు లేని లబ్ధిదారులకు వెంటనే ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని తహసీల్దారుకు ఎమ్మెల్యే సూచించారు.మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రధానంగా వర్షాలు పడి నిలిచినందున గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించాలని, లేదంటే దోమలు పెరిగి అంటు వ్యాధులు, విష జ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మైనార్టీలపై బీజేపీ, బీఆర్ఎస్ విద్వేషం

# అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కకుండా అడ్డుకునే కుట్ర

**మైనార్టీలంటే ఎందుకంత కడుపుమంట..?**

**తెలంగాణ కేబినెట్‌లో మైనార్టీ మంత్రి ఉండొద్దా?**

**రాజకీయ లబ్ది కోసం మతాల మధ్య చిచ్చు పెడతారా..?**

**బీజేపీ, బీఆర్ఎస్ పై ధ్వజమెత్తిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



తెలంగాణ కేబినెట్లో కాంగ్రెస్ సీనియర్ మైనార్టీ నేత, భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ అజారుద్దీన్‌కు చోటు కల్పిస్తుంటే ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు పన్నుతున్నాయంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచే కులమతాలన్నీ కలిసి కట్టుగా ఉండాలని చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా లౌకిక వాదంతో ముందుకు పోవాలన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచనే ఇప్పటికీ దేశాన్ని సమైక్యంగా ఉంచిదన్న విషయాన్ని గుర్తు చేశారు. కానీ, ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు ఎంపీ చామల.

గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు పొందడానికి బీఆర్ఎస్‌తో చేసుకున్న అంతర్గత ఒప్పందమే కారణమన్నారు. కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకూడదని, రాష్ట్రంలోనూ అధికారంలో ఉండకూడదన్న కుట్రతోనే బీజేపీ, బీఆర్ఎస్ ఏకమయ్యాయన్నారు. ఈ రెండు పార్టీలు గతంలో చేసిన కుట్రలను తాను చెప్పడం కాదని, కేసీఆర్ కూతురైన కవిత గారే ఎన్నో వేదికలపై బయటపెట్టారన్నారు ఎంపీ చామల. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నిక్లలోనూ కాంగ్రెస్‌ను ఓటగొట్టాలన్న లక్ష్యంతోనే ఈ రెండు పార్టీలు ఏకమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ వైపు ఓటర్లు ఉన్నారన్న విషయం ఎన్నికల సర్వేల్లో వెల్లడవుతుండడంతో ఆ రెండు పార్టీల్లోనూ కలవరం మొదలయ్యిందని, అందుకే జూబ్లీహిల్స్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో ఓ మంచి మైనార్టీ నాయకుడిగా ఎదిగిన అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలన్న ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంటే, దానికి అడ్డుకట్ట వేయడానికి బీజేపీ, బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తున్నాయని చామల విమర్శించారు. బీజేపీ నేతలు ఇవాళ ప్రత్యక్షంగా ఎలక్షన్ కమిషన్‌కు కంప్లైంట్ చేయడమే ఈ కుట్రకు నిదర్శనమని ఆయన అన్నారు. కేవలం ఫిర్యాదుతోనే బీజేపీ ఆగడం లేదని, అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కకుండా చేయడం కోసం గవర్నర్‌పైనా ఒత్తిడి తెచ్చి మంత్రి వర్గ విస్తరణ కార్యక్రమం జరగకుండా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. తెలంగాణలోని మైనార్టీ సోదరులు, మరీ ముఖ్యంగా జూబ్లీహిల్స్ మైనార్టీ సోదరులు ఈ విషయాన్ని గుర్తించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

భారత క్రికెట్ టీమ్ ప్లేయర్‌గా, కెప్టెన్‌గా అజారుద్దీన్ ఎంతో ఖ్యాతిని గడించి హైదరాబాద్ పేరును ప్రపంచ పటంపై పెట్టాడు. ఎంతోమంది క్రికెటర్లు అయ్యేందుకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి. అలాంటి వ్యక్తికి రాష్ట్ర కేబినెట్‌లో చోటు కల్పిస్తుంటే ఎందుకు ఓర్చుకోలేకపోతున్నారంటూ బీజేపీ, బీఆర్ఎస్‌లను చామల ప్రశ్నించారు. ఇటీవల ఎర్రగడ్డ దగ్గర మైనార్టీలకు ఖబరిస్తాన్ కోసం స్థలం కేటాయిస్తే కూడా ఈ రెండు పార్టీలు జనాన్ని రెచ్చగొట్టిన విషయాన్ని గుర్తు చేశారు చామల.

ఇదే సమయంలో బీజేపీ ద్వంద వైఖరిని కూడా ఎంపీ చామల ఎండగట్టారు. గత ఏడాది జనవరిలో రాజస్థాన్‌లో జరిగినటు వంటి బైపోల్స్‌లో గంగానగర్ జిల్లాలో శ్రీకరణ్‌పూర్ నియోజకవర్గంలో సురేందర్‌పాల్ సింగ్ అనే వ్యక్తిని 20 రోజుల ముందు అభ్యర్థిగా ఖరారు చేసిన బీజేపీ ఆయనకు మంత్రి పదవి కూడా ఇచ్చిందన్నారు. వాళ్లు చేస్తే ఒప్పు.. మేము చేస్తే తప్పా అంటూ బీజేపీ నేతలను ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలను సాకుగా చూపిస్తూ మైనార్టీలను దెబ్బకొట్టాలన్న ప్రయత్నాన్ని బీజేపీ చేస్తుంటే, ఆ పార్టీకి అన్ని రకాలుగా బీఆర్ఎస్ వంత పాడడం చూస్తుంటే ఆ రెండు పార్టీలు ఒక్కటే అన్న విషయం స్పష్టంగా అర్థమైపోతుంది. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో ఎంతో అవినీతి చేసినా, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల పేరుతో దోచుకుంటున్నా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడూ సీరియస్ యాక్షన్ తీసుకున్న దాఖలాలు లేవన్నారు చామల. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి గానీ, అప్పట్లో పార్టీ అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌గానీ చూసీచూడనట్లు ఊరుకున్నారే తప్ప, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎలాంటి విచారణలూ చేయించలేకపోయారన్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతిని ఆపలేకపోయారని విమర్శించారు. మిగులు రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ , అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా కూడా నిమ్మకు నీరెత్తినట్లు వాళ్లు వ్యవహరించడం చూస్తుంటే వాళ్లకు తెలంగాణ మీద చిత్తశుద్ధి కన్నా, రాజకీయ ప్రయోజనాలపైనే దృష్టి ఎక్కువ అన్న విషయం అవగతమవుతుందంటూ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు ఎలా వచ్చాయో, బీఆర్ఎస్ ఓట్లన్నీ ఎలా బీజేపీకి మళ్లాయో ప్రతీ ఒక్కరూ గమనించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఈ రోజు ఈ దుస్థితిలో ఉండడానికి కారణమైనటువంటి ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

ఈ ప్రచారంలో మంత్రి తో పాటు ఎమ్మెల్యేలు,రాందాస్ నాయక్,మట్ట దయానంద్,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ప్రచారంలో భాగంగా కళాకారుల ఆటపాటలతో డప్పుచప్పులతో మారిమోగుతున్న వెంగళరావు నగర్ డివిజన్

ఈ సందర్భంగా కళాకారులతో ఆడిపాడిన మంత్రి వాకిటి శ్రీహరి

ఇంటింటి ప్రచారంలో భాగంగా మంత్రి వాకిటి శ్రీహరి ఓటర్ల వద్దకు వెళ్లి వారిని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు

ప్రచారంలో భాగంగా ఒక టీ షాప్ లో టీ తయారు చేసి ఎమ్మెల్యేలకు ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని వచ్చిన సంక్షేమ పథకాలు గృహాజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు,సన్నబియ్యం,500లకే గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వివరించారు

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ను బి.ఆర్.ఎస్ పార్టీ విస్మరించిందని....కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని వివరించారు

ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పేదలకు 14,197 నూతన రేషన్ కార్డులు జారీ అయ్యాయి కొత్తగా రేషన్ కార్డులలో 8000 కు పైగా పేరు నమోదు చేసుకున్నారు

రేషన్ ద్వారా ఇప్పటికే పేదలకు 23,311 క్వింటాళ్ల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం వల్ల మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు

స్థానిక సమస్యలపైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు పూర్తి అవగాహన ఉంది

సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కృషి చేస్తాడని హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరిన మంత్రి వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యేలు

## సీనియర్ కాంగ్రెస్ నాయకులతో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న నవీన్ యాదవ్





**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి ) అక్టోబర్ 30** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేల సందడి..జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని లక్ష్మీ కాంప్లెక్స్ వద్ద పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రచారంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు , దామోదర రాజ నరసింహా గడ్డం వివేక్ వెంకటస్వామి ఏఐసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్ టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు , విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జ్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి , వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి , ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి కూడా పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు..ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న యువ, ప్రజా సంకల్పంతో నిండిన అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించడం ఎంతో కీలకమని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు..ప్రజలకు నిజమైన అభివృద్ధి, శాంతి, సామాజిక న్యాయం కావాలంటే నవంబర్ 11న జరగబోయే ఎన్నికల్లో చేత గుర్తు కు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీని ఘన విజయంతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు, స్థానిక నాయకులు, మహిళలు, యువత ప్రజలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో గెలుపు కాంగ్రెస్ దే

***అన్నీ సర్వేలు హాస్తం వైపే***

***నవీన్ యాదవ్ గెలుపు లాంఛనమే***

***పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో పేదలు నిర్లక్ష్యానికి గురయ్యారు***

***20 నెలల కాంగ్రెస్ పాలనలో కోటి 15 లక్షల తెల్ల రేషన్ కార్డులు***

***ఒక్క జూబ్లిహిల్స్ నియోజకవర్గం లోని పేదలకే 40 వేల తెల్ల రేషన్ కార్డుల మంజూరు***

***ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనారిటీ నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ***

***సన్నబియ్యం పంపిణీతో రాష్ట్ర వ్యాప్తంగా 3 కోట్ల 15 లక్షల మందికి లబ్ది***

***-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి***



జూబ్లిహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో అంతిమ విజయం కాంగ్రెస్ పార్టీదే నని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

అన్నీ సర్వేలు హస్తం వైపే వెలువడడమే ఇందుకు తార్కాణమని ఆయన పేర్కొన్నారు.

ఇక్కడి నుండి బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకే నని ఆయన తేల్చిచెప్పారు.

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని యూసుఫ్ గూడ డివిజన్ కృష్ణానగర్ లో సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో షాద్ నగర్ శాసనసభ్యులు ఇదూలపల్లి శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ నేత అజహరోద్దిన్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి,ఎస్.టి కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్,ఏ.ఐ. సి.సి కార్యదర్శి సంపత్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత ముదిరాజ్ ,బొల్లు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలు నిర్లక్ష్యానికి గురయ్యారని విమర్శించారు.

బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు



ఒక్కటంటే ఒక్క తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయలేక పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.

కేవలం 20 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలకు 89 లక్షల నుండి

కోటి 15 లక్షలకు తెల్ల రేషన్ కార్డులు పెంచామన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

ఒక్క జూబ్లిహిల్స్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకే 40 వేల తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశామని ఆయన గుర్తుచేశారు.

యావత్ భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా నిరుపేదలందరికి నాణ్యమైన సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన కొనియాడారు.

రాష్ట్ర జనాభాలోని 85 శాతం మంది ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనారిటీ ప్రజలకు సన్న బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలలో రోజు రోజుకు విశ్వసనీయత పెరుగుతుందని ఆయన చెప్పారు.

నాణ్యమైన సన్న బియ్యంతో 3 కోట్ల 15 లక్షల మంది లబ్ది పొందుతుండగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో ప్రయోజనం పొందుతున్నారన్నారు.అంతే గాకుండా గృహ జ్యోతి పథకంతో అర్హులైన నిరుపేదలందరికి 200 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

అటువంటి సంక్షేమ పథకాలను విస్మరించిన విపక్షాలు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారానికి పాల్పడడం విడ్డురంగా ఉందని ఆయన విరుచుకుపడ్డారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల నేతృత్వంలోనీ రాష్ట్ర ప్రజలకు సంపూర్ణమైన నమ్మకం కుదిరిందని,ఆ నమ్మకంతోటే ఇక్కడి ప్రజలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టబోతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర రోడ్డు రవాణా,బి.సి సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి.జె.పి,బి.ఆర్.ఎస్ లు ఒక్కటయ్యారని ఆరోపించారు.

ఆ రెండు పార్టీల కుట్రలను ఛేదించాడానికి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.

ఇదే నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్ర మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్న కిషన్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు విడుదల చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా ప్రశ్నించారు.

# ఇందిరమ్మ ఇండ్ల గుత్తేదారిపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**అక్టోబర్ 30, 2025–ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**:–సోనాల మండలం కౌఠ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా లబ్ధిదారుడిపై దాష్టీకం చేసిన గుత్తేదారు విషయంలో కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఘటనపై బోథ్ పోలీసు స్టేషన్‌లో FIR నం.201/2025 నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గుత్తేదారు ప్రవర్తనను తీవ్రంగా పరిగణించి, అతన్ని ఇందిరమ్మ హౌసింగ్ పనుల నుండి తొలగించి బ్లాక్‌లిస్ట్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సదరు గుత్తేదారు చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేసి, లబ్ధిదారుల ఇళ్లు ఇతర మేస్త్రీల ద్వారా పూర్తి చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. గుత్తేదారులు, మేస్త్రీలు ఎవరైనా లబ్ధిదారులపై దాష్టీకం లేదా దుర్వినియోగం చేస్తే, భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సరఫరాదారులు, మేస్త్రీలు రిజినబుల్ చార్జీలు తీసుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే మండల తహసీల్దార్, ఎం.పి.డీ.ఓ., ఏ.ఈ. (హౌసింగ్)లను వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో లబ్ధిదారుల పట్ల ఎవరైనా బెదిరింపులు, దుర్వినియోగం లేదా దాష్టీకం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# వేములవాడలో సోమవారం నుండి పత్తి కొనుగోలు ప్రారంభం.

## రైతులు ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి.
## కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్.
## వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మూడు కేంద్రాలలో సోమవారం రోజున అనగా నవంబర్ మూడవ తేదీ నుండి పత్తి కొనుగోలు ప్రారంభం కానున్నాయి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ఆధ్వర్యంలో ఈ కొనుగోలు జరుగుతాయని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరుకారున్నారు. ఆరుకాలం కష్టపడి పండించిన పత్తి పంటను రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చైర్మన్ తెలిపారు. ఈ పత్తి కొనుగోలు వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి, సంకె పల్లి, మరియు కోనరావుపేట మండలంలోని సుద్దాల కేంద్రాలలో ప్రారంభమవుతాయని తెలిపారు. అయితే రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండడానికి ముందస్తుగా ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్లాట్ బుక్ చేసుకోవడంలో సమస్యలు ఉంటే రైతులు సంబంధిత గ్రామాల వ్యవసాయ అధికారులను సంప్రదించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు చైర్మన్ వివరించారు. పత్తి రైతులందరూ సోమవారం నిర్వహించే కొనుగోలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నాణ్యమైన పత్తి పంటకు రైతులకు మద్దతు ధర లభిస్తుంది:

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**అక్టోబర్ 30, 2025– నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** నాణ్యమైన పత్తి పంటకు రైతులందరికీ మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి, పట్టణంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని వివరించారు. పత్తి రైతులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మద్దతు ధర అందివ్వాలని అన్నారు. రైతులు పండించిన పంటను మొత్తం సిసిఐ ( కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారానే సేకరించాలని అన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు పంటను అమ్మిన వెంటనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లను చేయాలని సూచించారు.

పత్తి పంటను అమ్మేందుకు వచ్చిన రైతుతో మాట్లాడుతూ, సాగు చేసిన విస్తీర్ణం, పంట పెట్టుబడి, దిగుబడి, తదితరాంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాకు 8 వేల 110 రూపాయల మద్దతు ధర అందిస్తుందని అన్నారు. పత్తి రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన



తేమశాతం ప్రకారం అమ్మి, మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు తమ పంటను అమ్మి, రైతులు నష్టపోవద్దని సూచించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట అమ్మకానికి సంబంధించి స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు.

పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదు: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రైతులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను అందించాలని పేర్కొన్నారు. తేమ నిర్ధారణ పారదర్శకంగా జరగాలని చెప్పారు. రైతులకు తమ పంటను అమ్మేందుకుగాను కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ గురించి అవగాహన కల్పిస్తూ ఉండాలని చెప్పారు. పత్తి పంట కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమయానికి పత్తి పంట కొనుగోలును పూర్తి చేస్తూ ఉండాలని సూచించారు. తేమశాతం లేని పంటను తీసుకువస్తే రైతులు మద్దతు ధర పొందవచ్చునని తెలిపారు.

పత్తి పంట కొనుగోలు విధానాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు.

అంతకుముందు పత్తి పంట కొనుగోలు ప్రారంభోత్సవానికి వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యేలకు జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వగృహాన్ని పునర్నిర్మించాలి.

## రాష్ట్ర మాజీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ డిమాండ్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తుఫాన్ ప్రభావంతో, భారీగా కురిసిన వర్షాలకు, కడప జిల్లాలోని కందిమల్లయ్యపల్లి లో బుధవారం రాత్రి కాలజ్ఞాని, సంఘసంస్కర్త తెలుగు రాష్ట్రాల భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వగృహం నేలమట్టం కావడంతో ఇరు రాష్ట్రాలలో ఉన్న భక్తులకు ఎంతో బాధను కలిగించిందని, మట్టి పలక రాయిలతో, చెక్కల, కట్టే స్తంభాల ఆధారంతో సుమారు 360 సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగిందని , భారీ వర్షాలతో చక్క స్తంభాలు కృంగిపోవడంతో గృహం నేలమట్టం అయిందని అక్కడ గ్రామస్తులు చెబుతున్నారని పొలాస నరేందర్ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామి మతానికి ఉమ్మడి రాష్ట్రాల నుండి విశ్వబ్రాహ్మణులే కాకుండా, కుల, మత, వర్గ, వర్ణ, విభేదాలు లేకుండా, అన్ని మతాలవారు, అన్ని వర్గాల వారు వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ని దర్శించుకుని, మొక్కులు తీర్చుకొని, పూజల నిర్వహించి అక్కడనే ఉన్న బ్రహ్మేంద్రస్వామి స్వగృహాన్ని దర్శించుకొని, తరించి వెళ్తుంటారని, అలాంటి గృహం భారీ వర్షాల కారణంగా నేలమట్టం కావడంతో భక్తులు చింతిస్తున్నారని నరేందర్ పేర్కొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి భూత భవిష్యత్, వర్తమానం గురించి సుమారు 400 సంవత్సరాల క్రితమే సమాజానికి బోధించిన మహనీయుడు, గొప్ప సంఘసంస్కర్త అని, ప్రపంచంలో ఇప్పటివరకు భవిష్యత్తులో జరిగేది, జరగబోయే దాని గురించి వివరంగా, స్పష్టంగా తెలియజేసిన మహనీయుడు వీరబ్రహ్మేంద్రస్వామి అని, అలాంటి వీరబ్రహ్మేంద్రస్వామి స్వగృహం ఎప్పటికీ, శాశ్వతంగా భావితరాల వారి దర్శనార్థం, జ్ఞాపకార్థంగా ఉండాల్సిందిగా ఇరు రాష్ట్రాల భక్తులు కోరుకుంటున్న దృష్ట్యా, ప్రాంతీయ బేధాలు చూపకుండా వీరబ్రహ్మేంద్రస్వామి అందరి వారీగా భావించి తక్షణమే ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ చూపి, ప్రత్యేకమైన నిధులు కేటాయించి చరిత్రలో నిలిచిపోయే విధంగా కనివిని, విని, ఎరుగని, రీతిలో వీరబ్రహ్మేంద్రస్వామి గృహాన్ని వాడిన వస్తువులను వాడుతూ, భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా, పాత జ్ఞాపకాలు చెరిగిపోకుండా, తిరిగి గృహాన్ని నిర్మించాలని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# వేములవాడ మైనార్టీ గురుకులంలో ఒకరోజు యోగా శిక్షణ కార్యక్రమం.



**వేములవాడ టౌన్ (ప్రజాబలం),** గురువారం రోజున ఆయుష్ ఆరోగ్యం మందిర్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల తిప్పాపూర్ లో ఒకరోజు యోగా శిక్షణ తరగతులు ఎలిగేటి కృష్ణ నేర్పించడం జరిగింది. ఉదయం విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుటకు, అనులోమా ప్రాణాయామం, జీర్ణ వ్యవస్థ మెరుగుపడుటకు వజ్రాసనం నేర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమం పట్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పీ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విధమైనటువంటి యోగశిక్షణ కార్యక్రమాన్ని అందించడం వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ మరియు శారీరక పెరుగుదలకు ఎంతో దోహదపడుతుందని ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించినందుకు



నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ .తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.

# కల్లాలలో తడిసిన వరి రైతులను పరామర్శించిన బిజెపి శ్రేణులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో బుధవారం రోజున కురిసినటువంటి భారీ తుఫాన్ వర్షాలతో వరి కొనుగోలు కేంద్రాలలో తడిచిన వడ్ల రైతులను పరామర్శించిన వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 రోజుల క్రితం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలలో ఒక్క క్వింటాల్ వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనలేదన్నారు. తక్షణమే ఈ కొనుగోలు కేంద్రాలలో ఉన్న ప్రతి గింజను మ్యాచర్ తో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని, ఈ అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండలం తరపున ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, పల్లికొండ నారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ చింతకుంట గౌతమ్, బూత్ అధ్యక్షులు ఆడపు విజయ్, ఆది జలంధర్, నల్ల వెంకటరెడ్డి, కళ్యాణ నరేష్, బుర్ర వినోద్, బిజెపి నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఆధునిక ప్రపంచాన్ని జయించే దిశగా.. సౌరభ్ శ్రీవాస్తవ



ప్రస్తుత ప్రపంచం అనేక మార్పులకు లోనవుతోంది. భౌగోళిక రాజకీయ సంబంధాలు కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. ఆర్థిక సరిహద్దులు కఠినంగా మారుతున్నాయి. సుంకాలు, సాంకేతికతలు, సరఫరా వ్యవస్థలు ఆయుధాలుగా మారుతున్నాయి. ఇలాంటి నూతన అంతర్జాతీయ పరిస్థితుల్లో.. సాంకేతిక సార్వభౌమత్వానికి పర్యాయపదంగా జాతీయ సార్వభౌమత్వం మారిపోయింది.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం స్పందిస్తున్న తీరు కార్యసాధకం, వాంఛనీయం. ఒకప్పుడు భవిష్యత్తు దిశగా నెమ్మదిగా సాగిన ప్రయాణం.. ఇప్పుడు వేగం పుంజుకుంది. డిజిటల్ మౌలిక వసతులు (డీపీఐ) విస్తరణ, రక్షణ, అంతరిక్షం వంటి వ్యూహాత్మక రంగాల్లో ప్రైవేటు సంస్థలకు అవకాశం ఇవ్వడం, ప్రపంచంలోనే మూడో అతి పెద్ద అంకుర సంస్థల వ్యవస్థను ప్రోత్సహించడం ద్వారా.. గడచిన దశాబ్దంలో ఆధునిక ఆవిష్కరణ ఆర్థిక రంగానికి అవసరమైన పునాది ఏర్పడింది. పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రధాన సమస్య అయిన పెట్టుబడుల లేమిని ఎదుర్కోవాలని ప్రధానమంత్రి నిర్ణయించారు.

పరిశోధనాభివృద్ధి కోసం 2024లో భారత్ చేసిన వ్యయం సుమారుగా 18 బిలియన్ డాలర్లు. ఇది ఈ రంగంలో చైనా చేస్తున్న 450 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇరవైలో ఒక వంతు కంటే తక్కువ ఉంది. ఇజ్రాయెల్ చేస్తున్న 25 బిలియన్ డాలర్ల కంటే కూడా తక్కువే. వ్యూహాత్మక, కీలకమైన రంగాల్లో అగ్రగామిగా ఎదగాలంటే.. 2035 నాటికి కనీసం 200 బిలియన్ యూఎస్ డాలర్లను లక్ష్యంగా చేసుకోవాలి. ఇది అంచనా వేసిన మన జీడీపీలో సుమారు 3 శాతం ఉంటుంది. దీనికి ప్రభుత్వ నిధులతో పాటు.. పరిశ్రమల నుంచి మరింత నిబద్ధత అవసరం. ప్రస్తుతం ఆర్ అండ్ డీకి దేశంలో చేస్తున్న వ్యయంలో పరిశ్రమల వాటా మూడో వంతు మాత్రమే ఉంది. ఇది ప్రపంచ ధోరణికి విరుద్ధం. ఈ సవాలు పెద్దదే అయినప్పటికీ.. సాధించలేనది మాత్రం కాదు.

**పరిశోధనలో నిశ్శబ్ద విప్లవం**

చాలా మంది గుర్తించిన దానికంటే బలమైన శాస్త్రీయ, సంస్థాగత వ్యవస్థ భారత్‌లో ఉంది. ప్రధానంగా ఐఐటీ, ఐఐఎస్‌సీ లాంటి అగ్రశ్రేణి విద్యా సంస్థలు అండర్ గ్రాడ్యుయేట్ల కంటే.. పోస్టు గ్రాడ్యుయేట్లనే ఎక్కువ తయారు చేస్తున్నాయి. ఈ సంస్థల్లో పరిశోధనాభివృద్ధి స్థాయి, నాణ్యత బాగా పెరిగింది. దీనికి కొన్ని ఉదాహరణలు: మానవ పిండం మెదడు త్రీడీ చిత్రాలను పదింతలు ఎక్కువ రిజల్యూషన్‌తో, అత్యంత వివరణాత్మకంగా ఐఐటీ మద్రాస్ రూపొందించింది. అంతర్జాతీయ వ్యయంతో పోలిస్తే పదో వంతుతోనే వీటిని తయారుచేశారు. ప్రస్తుతం మార్కెట్లో అగ్రగామిగా ఉన్న సంస్థ చేస్తున్న వ్యయంలో ఏడో వంతు ఉపయోగించి కృత్రిమ హృదయాన్ని ఐఐటీ కాన్పూర్ రూపొందించింది. క్యాన్సర్ నివారణకు సీఏఆర్-టీ సెల్ థెరపీని ఐఐటీ బాంబే అభివృద్ధి చేసింది. ఇది చికిత్స కోసం రోగులు వెచ్చించే ఖర్చును 90 శాతం వరకు తగ్గిస్తుంది. మానవ మెదడును స్ఫూర్తిగా తీసుకొని ఒక మాలిక్యులర్ ఫిలింలో16,500 వాహక స్థితులున్న అనలాగ్ కంప్యూటింగ్ వ్యవస్థను ఐఐఎస్‌సీ బెంగళూరు అభివృద్ధి చేసింది. దీనిలో సంప్రదాయ మెషిన్లలో ఉండే బైనరీ లాజిక్‌కు బదులుగా మరింత సమర్థవంతమైన న్యూరోమార్ఫిక్ వ్యవస్థలను ఉపయోగించడం ద్వారా ఏఐ కంప్యూటింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది.

మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధాన చర్యలతో సమానంగా ఈ ఆవిష్కరణల పెరుగుదల ఉంది. పలు దశలుగా ఉన్న అనుమతుల విధానాన్ని తొలగించి.. నూతన నిబంధనలు తీసుకురావడం ద్వారా పరిశోధనా సౌలభ్యం పెరిగి.. శాస్త్రవేత్తలకు నిర్ణయాధికారం లభించింది. ఈ మార్పులు1991 ఆర్థిక సంస్కరణల మాదిరిగా ఉన్నాయని, ఆవిష్కరణలకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తాయని మేధావి వర్గం ప్రశంసించింది. అమెరికా ఎన్ఎస్ఎఫ్ తరహాలో ఏర్పాటు చేసిన ఏఎన్ఆర్ఎఫ్.. భారతీయ పరిశోధనా వ్యవస్థను పునర్నిర్మిస్తుంది. అయిదేళ్ల కాలానికి రూ.50,000 కోట్ల బడ్జెట్‌అంచనాతో ఏర్పాటైన ఈ సంస్థ.. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు, ఆర్ అండ్ డీ ప్రయోగశాలల్లో చేపట్టే ప్రాథమిక, అనువర్తిత పరిశోధనలకు సంస్థల సహకారంతో నిధులు సమకూరుస్తుంది. ముఖ్యంగా.. దీనికి పారిశ్రామిక రంగంలో పేరుగాంచిన సీఈవో నాయకత్వం వహిస్తున్నారు. ఫలప్రదమైన, విభిన్న రంగాల దృక్కోణంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

**ఆర్డీఐ నిధి సామర్థ్యం**

సామర్థ్య నిర్మాణం కోసం ఏఎన్ఆర్ఎఫ్ ఏర్పాటు చేస్తే.. పరిశోధనలను ప్రోత్సహించడానికి రూ.1 లక్ష కోట్ల నిధులతో పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ (ఆర్డీఐ) నిధి ఏర్పాటు చేశారు. ఇది గణనీయమైన మార్పులను సులభంగా తీసుకువచ్చే కార్యక్రమం. వ్యూహాత్మక, నూతన సాంకేతికతల్లో పరిశోధనాభివృద్ధికి ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులను ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఇది సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, అంతరిక్షం, బయోటెక్, ఇంధనం తదితర రంగంల్లో విప్లవాత్మక సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి కార్పొరేట్ సంస్థలు, అంకుర సంస్థలు, ఎఫ్ఆర్‌వోలకు ఈక్విటీ, అధునాతన పరికరాలతో సహా దీర్ఘకాలిక, తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తుంది.

ఈ నిధిని నిపుణులు నిర్వహిస్తారు. ప్రభుత్వం కాదు. ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు చెందిన నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీలు పెట్టుబడులకు సంబంధించిన నిర్ణయాలను తీసుకుంటాయి. అలాగే ప్రభుత్వం, పరిశ్రమలు కలసి వివిధ రంగాల్లో చారిత్రక ఆవిష్కరణలు చేసేందుకు అవకాశాన్నిస్తాయి. దీనిని సమర్థవంతంగా అమలు చేయడానికి భాగస్వాములందరితోనూ.. శాస్త్ర, సాంకేతిక విభాగం విస్తృత సంప్రదింపులు చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. భారత డీప్-టెక్ రంగాన్ని మార్చగలిగిన సామర్థ్యం ఆర్డీఐకు ఉంది. పాత ఉదారవాద శిథిలాలపై కొత్త అంతర్జాతీయ వాణిజ్య విధానాలను అభివృద్ధి చేసి, వాటిని అమలు చేసేందుకు చైనా ప్రయత్నిస్తున్న ఈ తరుణంలో.. భారత్‌కు అవసరమైన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ఈ నిధి అందిస్తుంది.

**చరిత్ర నేర్పిన పాఠాలు**

ఎప్పుడూ గుర్తుంచుకోవాల్సిన చారిత్రక అంశాలు కొన్ని ఉన్నాయి. రెండో ప్రపంచ యుద్ధం ముగిసేనాటికి సాంకేతికత, ఆవిష్కరణల్లో అమెరికా ప్రపంచంలో అగ్రస్థానంలో లేదనే విషయం మనలో చాలామందికి తెలియదు. 1945లో అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్ నియమించిన, వనీవర్ బుష్ రచించిన 'సైన్స్ - ది ఎండ్‌లెస్ ఫ్రాంటియర్' నివేదికతో ఆ దేశంలో మార్పు మొదలైంది. ఇదే ఎన్ఎస్ఎఫ్ సహా ఇతర సంస్థలను ఏర్పాటు చేయడానికి కారణమైంది. వ్యాధులను ఎదుర్కోవడానికి, జాతీయ భద్రతకు హామీ ఇవ్వడానికి, జీవన ప్రమాణాలను పెంపొందించడానికి, కొత్త పరిశ్రమలు, ఉద్యోగాలను సృష్టించడానికి.. ప్రభుత్వం కచ్చితంగా పరిశోధనాభివృద్ధిలో పెట్టుబడులు పెట్టాలని, శాస్త్రీయ మౌలికవసతులను రూపొందించాలని, ప్రతిభను అభివృద్ధి చేయాలని, ఆర్ అండ్ డీలో పెట్టుబడులు పెట్టేలా ప్రైవేటు రంగానికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఈ నివేదిక ప్రతిపాదించింది. ఈ దార్శనికతే.. ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికాకు ఆధిపత్య శక్తిని ఇచ్చింది.

"పరిశోధనాభివృద్ధిపై దృష్టి సారించకుండా, పెట్టుబడులు పెట్టకుండా.. మధ్యస్థ ఆదాయ స్థితి నుంచి అధిక ఆదాయం పొందే స్థాయికి ఏ సమాజం వెళ్లినట్లు మానవ చరిత్రలో లేదు" అని హార్వర్డ్ ప్రొఫెసర్ తరుణ్ ఖన్నా అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలన్న ప్రధానమంత్రి కలను సాధించాలంటే.. ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యం జాతీయ లక్ష్యం కావాలి - ఈ స్ఫూర్తి అన్ని రంగాలు, సంస్థల్లో ప్రతిబింబించాలి

**సర్వం సిద్ధం**

ఇప్పటివరకు అత్యున్నత స్థాయిలో ప్రభుత్వం బలమైన ప్రాతను పోషిస్తూ వచ్చింది. ఇప్పుడు ఇతరులు సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఇది దేశానికి అత్యంత ముఖ్యమైన అంశమని, దీనికి వేగం, దృఢ విశ్వాసం, ధైర్యం అవసరమని ప్రభుత్వ విభాగాలన్నీ గుర్తించాలి. పరిశోధనలు చేసే సమయంలో అప్పుడప్పుడూ పొరపాట్లు దొర్లడం సహజం. వాటిని వైఫల్యాలుగా కాకుండా.. నేర్చుకోవడానికి అవకాశంగా పరిగణించాలి. సవాలును స్వీకరించడానికి వెనుకాడితే.. అవకాశం చేజారిపోతుంది. ఆర్ అండ్ డీ పెట్టుబడుల్లో ఇప్పటికే భారత్ వెనకబడి ఉంది. ఇప్పటికీ ధైర్యం చేయలేకపోతే.. తర్వాత చింతించాల్సి వస్తుంది.

చైనా మాత్రమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు.. సొంతంగా అభివృద్ధి చేసుకున్న సాంకేతిక పరిజ్ఞానాలకు తమ మార్కెట్లలో ప్రాధాన్యమిచ్చే మార్గాలను కనుగొన్నాయి. తద్వారా తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలోకి తీసుకెళ్లడానికంటే ముందే పూర్తిగా మెరుగుపరుచుకొనే అవకాశాన్నిస్తున్నాయి. మనం కూడా అలా చేయకపోతే.. భవిష్యత్తులో అంతర్జాతీయ విజేతలుగా నిలిచే సమర్థులు వెనకబడిపోవచ్చు. అలాగే మన విప్లవాత్మక కార్యక్రమాలు వారి సామర్థ్యాన్ని కోల్పోవచ్చు.

అమెరికా నుంచి చైనా, జపాన్, దక్షిణ కొరియా వరకు ఉన్న అంతర్జాతీయ ఆవిష్కరణ వ్యవస్థల్లో అత్యంత విలువైన సంస్థలు మేధో హక్కులు, మానవ వనరులపైనే నిర్మితమయ్యాయి. దీనికి భిన్నంగా.. భారతీయ పరిశ్రమలు ఆవిష్కరణ హక్కులపై అతి తక్కువ పెట్టుబడులు పెట్టాయి. ప్రయోగశాల నుంచి మార్కెట్ వరకు అత్యాధునిక పరిశోధనను తీసుకెళ్లడానికి ఆర్థిక సంస్థాగత సామర్థ్యం వారి వద్ద ఉంది. అందుకే పరిశోధనాభివృద్ధిలో వారు మరిన్ని పెట్టుబడులు పెట్టాలి. పరిశోధన సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకోవాలి. ఆశాజనకంగా ఉన్న అంకుర సంస్థలను కొనుగోలు చేయాలి లేదా నిధులు సమకూర్చాలి. అలాగే భారతీయ శాస్త్రీయ విజ్ఞానంపై నమ్మకం ఉంచాలి. మన అంకుర సంస్థలు దానికి తగిన మార్గాన్ని చూపిస్తున్నాయి.

**ముందున్న మార్గం**

దార్శనికమైన ప్రభుత్వ విధానాన్ని విస్తృతస్థాయిలో అమలు చేసినపపుడు అది పరిపాలనను, సమ్మిళితత్వాన్ని ఎలా మార్చగలదో ఆధార్, యూపీఐ, ఓఎన్‌డీసీ తదితరమైన భారత డిజిటల్ మౌలిక వసతులు నిరూపించాయి. ఆవిష్కరణల విషయంలో ఇదే తరహా ఫలితాన్ని సాధించగలిగే సామర్థ్యం ఆర్‌డీఐ నిధికి ఉంది. కావాల్సినవన్నీ అందుబాటులో ఉన్నాయి.. సమయం అనుకూలంగా ఉంది. ప్రభుత్వం, పరిశ్రమ, పరిశోధనా సంస్థలు కలసి పనిచేస్తే.. కొత్త ఇన్నింగ్స్‌కు ఆర్‌డీఐ నిధి నాంది పలుకుతుంది. ఫలితంగా సాంకేతికతలో పోటీకి మాత్రమే పరిమితం కాకుండా.. దాని వేగాన్ని కూడా భారత్ నిర్దేశిస్తుంది.

రచయిత నాస్కామ్, ఐవీసీఏ, టీఐఈ సహ వ్యవస్థాపకుడు, పూర్వ చైర్మన్

# వరకట్న వేధింపుల కారణంగా ముస్లిం బాలికల మరణాలలో పెరుగుదల

దక్షిణాసియాను చాలా కాలంగా పీడిస్తున్న సామాజిక ఆచారం వరకట్నం, ప్రాణాలను బలిగొంటూ, కుటుంబాలను నాశనం చేస్తూ, మహిళల గౌరవాన్ని వక్రీకరిస్తూనే ఉంది. భారతదేశంలోని మతాలను ఇది దాటినప్పటికీ, ముస్లింలలో దాని ఉనికి ముఖ్యంగా ఆందోళనకరంగా ఉంది, ఇస్లాం ఈ ఆచారాన్ని స్పష్టంగా నిషేధించింది.

ఇటీవలి సంవత్సరాలలో, వరకట్న డిమాండ్లతో ముడిపడి ఉన్న వేధింపులు, హింసలు మరియు యువ ముస్లిం మహిళల మరణాల నివేదికలు సమాజాలను కదిలించాయి, ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌కు చెందిన 22 ఏళ్ల ముస్లిం అమ్మాయి గుల్ఫిజా, ఆమె భర్త ఆమెను యాసిడ్ తాగమని బలవంతం చేసిన తాజా బాధితురాలు, అక్కడ ఆమె రూ. 10 లక్షల డిమాండ్ కోసం రక్తం వాంతి చేసుకుని మరణించింది.

వరకట్నం పట్ల ఇస్లామిక్ వైఖరిని మరియు భారతదేశంలో ముస్లిం బాలికలు ఎదుర్కొంటున్న విషాద వాస్తవాలను అర్థం చేసుకోవడం ఈ వైరుధ్యాన్ని పరిష్కరించడానికి చాలా కీలకం. ఇస్లాంలో, వరకట్నం (జాహెజ్ లేదా దహేజ్) అనే భావన లేదు. బదులుగా, మతం మహర్‌ను నిర్దేశిస్తుంది, ఇది వరుడి నుండి వధువుకు తప్పనిసరి బహుమతి, ఇది గౌరవం, ఆర్థిక భద్రత మరియు ఆమె హక్కుల గుర్తింపును సూచిస్తుంది. మహర్ అనేది వధువు ఆస్తి మాత్రమే, మరియు ఆమె భర్త లేదా అత్తమామలతో సహా ఎవరికీ దానిని క్లెయిమ్ చేసే అధికారం లేదు.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఉత్తమ వివాహం ఆర్థికంగా మరియు సామాజికంగా అతి తక్కువ భారంతో కూడిన వివాహం అని నొక్కి చెప్పారు. ఆయన సొంత కుమార్తెలను సరళంగా, విస్తృతమైన డిమాండ్లు లేదా భౌతిక అంచనాలు లేకుండా వివాహం చేసుకున్నారని కథనాలు హైలైట్ చేస్తాయి. అందువల్ల, నేడు ఆచరించబడుతున్న వరకట్నం అనేది ఇస్లామిక్ విలువలైన న్యాయంగా, కరుణ మరియు స్త్రీల పట్ల గౌరవానికి నేరుగా విరుద్ధంగా ఉండే ఒక ఆవిష్కరణ (బిద్'అత్).

ఈ బోధనలు ఉన్నప్పటికీ, సాంస్కృతిక ప్రభావాలు, వలసరాజ్యాల యుగం నాటి వ్యక్తిగత చట్టాల క్రోడీకరణలు మరియు ఇస్లామేతర సంప్రదాయాల అనుకరణ కారణంగా వరకట్న ఆచారాలు దక్షిణాసియాలోని ముస్లిం సమాజాలలోకి చొచ్చుకుపోయాయి. ఇస్లాం అణచివేతగా ఖండించేది దురదృష్టవశాత్తు, అనేక కుటుంబాలలో సాధారణమైంది. భారతదేశం మాత్రమే ప్రతి సంవత్సరం వేలాది వరకట్న సంబంధిత మరణాలను నమోదు చేస్తుంది మరియు ముస్లిం మహిళలు ఈ దారుణమైన గణాంకాల నుండి తప్పించుకోలేరు. జనాభా పరిమాణం కారణంగా హిందూ-మెజారిటీ కేసులను డేటా తరచుగా హైలైట్ చేసినప్పటికీ, ముస్లిం మహిళలు కూడా వరకట్నానికి సంబంధించిన క్రూరత్వాన్ని ఎదుర్కొంటున్నారు.

భారతీయ ముస్లింలలో వరకట్నం కొనసాగుతుండటం విశ్వాసం మరియు ఆచారాల మధ్య లోతైన వైరుధ్యాన్ని వెల్లడిస్తుంది. ఒక వైపు, ముస్లింలు ఖురాన్ మరియు సున్నతులను అనుసరిస్తున్నందుకు గర్విస్తారు,

ఇక్కడ మహిళల హక్కులు రక్షించబడతాయి. మరోవైపు, ఆచరణలో, అనేక కుటుంబాలు కుమార్తెలను ఆర్థిక భారాలుగా భావిస్తాయి, వారిని ఇస్లాం స్పష్టంగా తిరస్కరించే సంప్రదాయానికి గురిచేస్తాయి. ఇస్లామిక్ సూత్రాలకు ఈ ద్రోహం మహిళలకు హాని కలిగించడమే కాకుండా ముస్లిం సమాజం యొక్క నైతిక నిర్మాణాన్ని కూడా బలహీనపరుస్తుంది. వరకట్న ఆచారాలను అమలు చేయడంలో సమాజం యొక్క నిశ్శబ్దం మరియు కొన్నిసార్లు సహకారం న్యాయం మరియు దయ యొక్క ప్రవచనాత్మక సందేశాన్ని బలహీనపరుస్తుంది.

ఇతరుల సంపదను అన్యాయంగా తినకూడదని ఖురాన్ హెచ్చరిస్తుంది, అయినప్పటికీ వరకట్నం డిమాండ్లు ఆచారంగా ముసుగులో దోపిడీ తప్ప మరొకటి కాదు.

దిగ్భ్రాంతికరమైన మరణాలకు మించి, భారతదేశంలో లెక్కలేనన్ని ముస్లిం మహిళలు కట్నం కారణంగా నిరంతరం మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కొత్తగా పెళ్లైన వధువులకు వారి కుటుంబాలు ఏమి చేశాయో లేదా ఏమి అందించలేదో తరచుగా గుర్తుకు వస్తుంది. ఈ నిరంతర అవమానం వారి గౌరవాన్ని దోచుకుంటుంది మరియు విషపూరిత వైవాహిక వాతావరణాలను సృష్టిస్తుంది. తల్లిదండ్రులు కూడా తరచుగా కుమార్తెలు ఉన్నప్పుడు ఆర్థికంగా నిరాశ చెందుతారు, ఎందుకంటే వారిలో చాలామంది కొడుకు విద్య మరియు కెరీర్‌లలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు, నమ్మిన కుమార్తెలు కట్నం ద్వారా వనరులను మాత్రమే హరిస్తారు. అందువల్ల, ఈ ఆచారం పరోక్షంగా నిరక్షరాస్యత, చిన్ననాటి వివాహాలు మరియు ముస్లిం గృహాలలో బాలికలను నిర్లక్ష్యం చేయడానికి దారితీస్తుంది.

భారతదేశ వరకట్న నిషేధ చట్టం (1961) వరకట్న డిమాండ్లను నేరంగా పరిగణిస్తుంది మరియు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 304%దీ% (ఇప్పుడు %దీమీ% సెక్షన్ 79 మరియు 80) వరకట్న మరణాలను పరిష్కరిస్తుంది.

చట్టాలు ఉన్నప్పటికీ, వాటి అమలు బలహీనంగా ఉంది. బెదిరింపులు, కుటుంబ మద్దతు లేకపోవడం లేదా సామాజిక కళంకం భయంతో బాధితులు తరచుగా మౌనంగా ఉంటారు. పోలీసు దర్యాప్తులు అర్థరహితంగా ఉండవచ్చు మరియు కోర్టు కేసులు సంవత్సరాల తరబడి కొనసాగుతూ, దుఃఖిస్తున్న కుటుంబాలకు న్యాయం జరగకుండా నిరాకరిస్తాయి.

ముస్లిం నాయకులు మరియు సంస్థలు, చట్టపరమైన పరిష్కారాలపై మాత్రమే ఆధారపడకుండా, సమస్య యొక్క మతపరమైన మరియు సాంస్కృతిక కోణాలను ముందుగానే ఎదుర్కోవాలి.

మసీదులలో ప్రసంగాలు, విద్యా ప్రచారాలు మరియు సమాజం నేతృత్వంలోని జోక్యాలు ముస్లిం సమాజంలో వరకట్నం సాధారణీకరణను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. వరకట్నంతో ముడిపడి ఉన్న భారతీయ ముస్లిం బాలికల పెరుగుతున్న మరణాలు మతపరమైన ఆదర్శాలు మరియు జీవించిన వాస్తవాల మధ్య కలతపెట్టే అంతరాన్ని వెల్లడిస్తున్నాయి. ఈ సామాజిక చెడుకు కోల్పోయిన ప్రతి జీవితం సమాజం యొక్క మనస్సాక్షిపై ఒక మరక. 'భారతీయ ముస్లింలు న్యాయం, కరుణ మరియు మహిళల గౌరవాన్ని సమర్థించే విశ్వాసం యొక్క అనుచరులుగా తమ గుర్తింపును తిరిగి పొందాలంటే, వారు వరకట్నానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేయాలి' అని జామియా మిలియా ఇస్లామియా ప్రొఫెసర్ ఇన్నా వార్సీ అన్నారు.

# యు డైస్ పై ఓరియంటేషన్ ప్రోగ్రాం




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 30( ప్రజాబలం )**

వికారాబాద్ జిల్లా: మర్పల్లి, యు డైస్ పైన ఓరియంటేషన్ ప్రోగ్రాం మండల విద్యాధికారి అంజిలయ్య గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది మండల పరిధిలోని అన్ని పాఠశాలలు ప్రధాన ఉపాధ్యాయులతో యు డైస్ కు సంబంధించిన ఫార్మేట్ ఏ విధంగా నింపాలని చెప్పడం జరిగింది ఈ స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విద్యార్థులకు సంబంధించిన డీటెయిల్స్ మరియు టీచర్స్ కు సంబంధించిన డీటెయిల్స్ అన్నిటి కొరకు వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గవర్నమెంట్ లోకల్ బాడీ మోడల్ స్కూల్ కేజీబీవీ ఆశ్రమ హై స్కూల్ ప్రవేట్ స్కూల్స్ యొక్క ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది వీటితోపాటు ఎఫ్ ఆర్ ఎస్ కు సంబంధించి నాట్ ఇన్ గోల్డ్ స్టూడెంట్స్ కొరకు చర్చించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల విద్యాధికారి అంజిలయ్య ఆర్పీలు కేశవులు మరియు శ్రీకాంత్ సార్ సి ఆర్ పి మల్లేశం మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ముంథా తుఫాను వల్ల అప్రమత్తంగా ఉండాలి

## మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు , రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ మైన, ఆందోల్- జోగిపేట మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, ఒక సందర్భంలో మాట్లాడుతూ, ముంచుకొస్తున్న ముంథ తుఫాన్, భారీ వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు, అంతేకాకుండా రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని, ఇప్పటికే కోసిన వరి పంటను, సురక్షితంగా ప్రదేశాలకు తరలించి, కవర్ చేయాలని ఆయన అన్నారు, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని, అనారోగ్యంతో ఉన్నవారు, ఈ చల్లటి వాతావరణం వలన, ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నందున, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, చిట్టిబాబు అన్నారు......

# సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలి

## కార్పొరేట్ ఐ.టి డి.వై. జి.ఎం ఏం. శ్రీనివాసరావు



**చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 30 :** సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మందమర్రి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఎం.శ్రీనివాస రావు, డి.వై జి.ఎం (ఐ.టి) కార్పొరేట్ తెలిపారు. మందమర్రి జి.వి.టి.సి సమావేశ మందిరంలో గురువారం సైబర్ నేరాలపై ఉద్యోగులకు కల్పించే అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెలగా అక్టోబర్ నెలను ప్రకటించారని, దానికి అనుగుణంగా అధికారులు గనులపై కార్మికు లకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల సైబర్ మోసాలు పెరుగుతున్నాయన్నారు. ఆర్థిక లావాదే వీలకు సంబంధించిన ఎలాంటి వ్యక్తిగత సమా చారాన్ని అపరిచిత వ్యక్తులకు తెలియజేయరాదన్నారు . ఈ కార్యక్రమంలో ఈమెయిల్ సేఫ్టీ, మొబైల్ సేఫ్టీ, డిజిటల్ అరెస్ట్,మొదలగు విషయాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సైబర్ నేరాలపై నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాస రావు, డి.వై జి.ఎం (ఐ.టి) కార్పొరేట్, డి.ఎస్ నానా పర్నవేస్ డి.వై. సి.ఐ.ఎస్.ఓ%-%సింగరేణి, మందమర్రి జి.వి.టి.సి మేనేజర్ శంకర్, మందమర్రి డి.వై మేనేజర్ (ఐ.టి) రవి, జి.వి.టి.సి ట్రైనింగ్ అధికారి అశోక్, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.






మందమర్రి ఏరియాలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సింగరేణి ఎస్. ఓ . టూ.జి.ఎం గా ఆర్. విజయ ప్రసాద్ కు వీడ్కోలు సమావేశాన్ని జనరల్ మేనేజర్ కార్యాలయంలో మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో, మందమరి ఏరియాలో ఎస్ ఓ టు జి ఎం గా విధులు నిర్వహించిన ఆర్. విజయ ప్రసాద్ ని మందమర్రి ఏరియా నుండి బదిలీ పై జి. ఎం, హెచ్.ఆర్.డి కార్పొరేట్ వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మందమరి ఏరియా అధికారులు కలిసి జ్ఞాపికను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ, ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యమని అన్నారు. ఈ సందర్భంగా ఎస్. ఓ. టు.జి ఎం గా ఆర్. విజయ ప్రసాద్ మందమర్రి ఏరియాలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జిఎం సేఫ్టీ రఘు కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ మరియు మందమరి ఏరియా హెచ్.ఓ.డిలు పాల్గొన్నారు.

# కాంపెల్లి సమ్మయ్యకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీకి కులభాంధవుల డిమాండ్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 30:** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో గడిచిన 70 సంవత్సరాల కాలంలో ఒక ఎమ్మెల్యే గాని ఒక ఎంపీ గాని కనీసం డిసిసి పదవులు మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వడం లేదని ఇప్పటికైనా కాంపెల్లి సమ్మయ్య కు అధ్యక్ష పదవి ఇవ్వాలని మాదిగ కులభాంధవుల కాంగ్రెస్ పార్టనీ వారు డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఓ సమావేశమంలో నాయకులు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థి సంఘం నాయకుడు గా సుదీర్ఘంగా 40 సంవత్సరాల కాలం నుండి కాంగ్రెస్ లో నిబద్ధత కలిగిన కార్యకర్త గా సేవందిస్తున్నాడు. నమ్ముకున్న సిద్ధానికి కట్టుబడి ఉండి పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి కంకణ బద్దులు గా ఉంటూ పార్టీ ఏ ఆదేశాలు ఇచ్చినప్పటికీ పూర్తిగా నిర్వర్తిస్తూ మంచి పేరు ఉన్న నాయకుడుగా పేరు గాంచాడని అన్నారు. స్టేట్ ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ మరియు. క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మాదిగ బిడ్డ కాంపెల్లి సమ్మయ్య కి మంచిర్యాల డిసిసి పదవి ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి విన్నవిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగపిండి శంకర్, దాసరి ఎల్లారం, దాసరి రాజనర్సు, విరుగురాల వెంకన్న, గొల్లపల్లి ఓదేలు, గసిగంటి శంకర్, రవి, వేల్పుల కిరణ్, ముల్కల రమేష్, రవి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో రన్ పర్ యూనిటీ

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

## మందమర్రి ఎస్.ఐ శివనీతి రాజశేఖర్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 30:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" మందమర్రి పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2K రన్ - లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ ఎస్.ఐ శివనీతి రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశ ఐక్యతకు ప్రతీక, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని "జాతీయ ఏక్తా దివస్" వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా, జాతీయ సమైక్యతను చాటిచెప్పే "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని మందమర్రి పోలీస్ విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. శుక్రవారం ఉదయం 7:00 గంటలకు సింగరేణి గ్రౌండ్ నుండి 2 కే రన్ ప్రారంభమై ఓల్డ్ బస్టాండ్ లో ముగుస్తుందన్నారు. ఈ 2కే రన్ లో మందమర్రి పట్టణ ప్రజలందరూ, యువతీ యువకులు, పెద్దలు అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ - జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమని స్వాతంత్ర్య భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి, అకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేనివన్నారు. ఆయన దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందన్నారు.ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, దేశభక్తికి, త్యాగానికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమణి కొనియాడారు. ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తోంది. "రన్ ఫర్ యూనిటీ" ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకుందామన్నారు. ఈ రన్‌లో పాల్గొనడం ద్వారా, మనం సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఐక్యతా సందేశాన్ని అందిద్దాం. అందరూ ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములై, విజయవంతం చేయాలన్నారు.

# ముస్లిం ప్రజలకు తాయిలం

## చూపిస్తున్న హస్తం నాయకులు











**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 30 అక్టోబరు 2025** జూబిలీహిల్స్ ఉప ఎన్నికలు దిన దినంగా రక్తి కట్టుతూ కాంగ్రెసు నాయకులు డ్రామాలకు తెర లేపు తున్నారనీ, అసలుకు వారు ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను తుంగలో త్రొక్కి సాగుతున్న ప్రస్తుత ప్రభుత్వ పాలనాధికారులు ఇప్పుడు కొత్త నినాదం తెరపైకి తెచ్చి ముస్లిం మైనార్టీలకు తాయిలం లాగా జూబిలీహిల్స్ ఉపఎన్నికలు కాగానే ముస్లిం నేత అజారుద్దీన్ కు మంత్రి పదవీ, మిగతా అందరికీ అందుబాటులో ఉండి అన్ని సదుపాయాలు కల్పిస్తామని సొల్లు కబుర్లు చెబు తున్నారని ముస్లిం మహిళలు, యువత వాపోతున్నారు. ప్రస్తుత ఎన్నికలప్పుడే తీవ్ర పదజాలలను వినుచున్న తాము రాబోయే కాలంలో పరిస్థితి అంచనా వేసి చూసుకుంటే ముమ్ముందు తమ తమ బస్తీలలో ప్రజా సమస్యల పరిష్కారం కోరకు స్థానిక మహిళలు, వయోజన ప్రజలు, ప్రత్యేకించి ముస్లిం మహిళలు వారి వద్దకు ఎలా వెళ్ళ గలమని ప్రశ్నిస్తూ అందుకు గాను మాగంటి సునీత గోపినాథ్ బహెన్కే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆమె విజయం కొరకు తామంతా కారు గుర్తుకు ఓటు వేసి, బందు మిత్రులతో ఓటు వేయించేలా తాము కృషి చేస్తున్నామని ముక్త కంఠంతో తెలియ పరచారు. పరిణామంగా కాంగ్రెసు ప్రభుత్వ పాలనకు చరమ గీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నవని సంకేతాలు కనపడు తున్నవని ప్రజలు వారి అభిప్రాయాలను వ్యక్త పరుస్తున్నారు. ఇట్టి పరిస్థితిలో అఖండ మెజారిటీతో గెలువ బోతున్న సమయంలో మణికొండ బి.ఆర్.ఎస్ కార్యకర్తలు కారు గుర్తుకు ఓటు వేయించడానికి తమ వంతు కృషిగా వీధి వీధి తిరుగుతున్నారని అందులో భాగంగా బూత్ 24 నుండి స్థానికులు జీషాన్, రమేశ్, సంపత్, బిలాల్, సీనియర్ నాయకులు భాను చందర్, బిందూ, కుమార్, వెంకటేశ్, సన్నీ. బూత్ 25 లో స్థానికులు రవికుమార్, అశోక్, ఎండి ఫయాజ్, డాన్ శీను, దస్తగిరి ముషీరాబాద్ నాయకులు ఎస్టీ ప్రేమ్, బి. కిరణ్ కుమార్. మణికొండ జనరల్ సెక్రటరీ గుట్టమీద నరేందర్, నాయకులు షేక్ అరీఫ్, యాలాల కిరణ్, షకీలా రెడ్డి. 26 బూత్ లో స్థానికులు వాసవి, స్వప్న, పుష్ప, అంకమ్మ, జ్ఞానేశ్వర్, అశోక్, రాధిక పార్టీ సీనియర్ లు ప్రభు, సుమనలిని, రేఖ, దేవీ ప్రియ. బూత్ 29 లోనీ ఫాల్కన్ వ్యాలీ కాలనీ, ఆదిత్య లెగ్రాండియస్, వెటర్నరీ కాలనీ, అపర్ణా ఔరా, సీనియర్ వ్యాలీలో విస్తృతంగా పర్యటించి ప్రతి ఇంటి ఓటర్లను కలసిన స్థానిక నాయకులు వెంకటేష్, ప్రభాకర్ లతో పాటు పార్టీ మణికొండ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కిరణ్, ముశిరాబాద్ గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశ్. బూత్ 30 లో స్థానికులు వెంకటయ్య, రవీందర్, మల్లేష్, యదారావు, అశోక్, పరమేశ్వర్ మణికొండ నుండి మాజీ కౌన్సిలర్ ఆలశ్యం నవీన్ కుమార్, ముషీరాబాద్ నుండి మూర్తి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారనీ ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలిపారు.

# భీమేశ్వర ఆలయంలో బాంబే హైకోర్టు న్యాయమూర్తి దంపతులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రారా రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం అయినా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందేష్ ఎస్ దేశ్ పాండే తమ కుటుంబ సమేతంగా గురువారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు, ఆలయ అర్చకులు న్యాయమూర్తి దంపతులకు ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు

## చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సి. ఎస్.) శశిధర్ రాజు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 :** ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సి. ఎస్.) శశిధర్ రాజు తెలిపారు. 2024- 25 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు అవకతవకలలో భాగస్వామ్యులైన రామారావు పేట గ్రామంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు, మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణాధికారి, 8 మంది రైతులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లపై రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ జైపూర్ పోలీస్ స్టేషన్ లో 316 క్లాస్ 5, 318 క్లాస్ 4 సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నంబర్ 207/25 నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో 1 కోటి 39 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని, జిల్లాలో 740 ఎకరాలలో 6 వేల 322.6 క్వింటాళ్ల ధాన్యమును 8 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి 1 కోటి 39 లక్షల రూపాయలు జమ చేసినట్లుగా ఆన్లైన్ ప్యాడి ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో తప్పుడు సమాచారాన్ని నమోదు చేశారని, వీటితో పాటు రవాణా ఖర్చుల కింద 1.90 లక్షల రూపాయల ట్రక్ చిట్టీలు సృష్టించి నమోదు చేశారని తెలిపారు.జైపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ. ఎస్.డి.శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు..సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 30:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా నవీన్ యాదవ్ తో కలిసి ఎర్రగడ్డ డివిజన్ లోని ఆనంద్ నగర్, బంజారా నగర్, ప్రేమ్ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, జామియా మసీద్, నూర్ మసీద్, న్యూస్ సుల్తాన్ నగర్, నేతాజీ నగర్, రాజీవ్ నగర్ పార్క్ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , ఎమ్మెల్యేలు డా. ఆర్ భూపతి రెడ్డి, తూడి మేఘా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, శ్రీ డా. రాజేష్ రెడ్డి, గణేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఇన్ ఛార్జ్ చైర్మన్లు ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి చైర్మన్ వరంగల్ గుత్తా అమిత్ రెడ్డి చైర్మన్ తెలంగాణ విజయ డెయిరీ డెవలప్మెంట్, తహర్ బిన్ హమ్దాన్ చైర్మన్ ఉర్దూ అకాడమీ. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వారి బృందంతో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే. ఆయన యువ నాయకుడు, విద్యావంతుడు, సేవ కార్యకమాలతో ప్రజలకు చేరువైన వ్యక్తి . అందువల్ల ప్రతి ఓటరును కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేయమని, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మనవి చేస్తున్నాను అని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, సుంకన్న, శేఖర్ గజానంద్, రాము గౌడ్, అహమద్, హర్షద్ సోను, జెల్ల శివ, సతీష్ రెడ్డి, అరుణ్ గౌడ్, రాము, పల్లపు వేణు, జాకిర్ పాషా, సురేందర్, కృష్ణ మూర్తి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని నినాదాలతో జోష్ నింపారు.

# రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి పంపిణీ

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 30 :** నిరుపేద, అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని, నవంబర్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాలలో రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా రేషన్ సన్న బియ్యం కొరకు ఒక వేలిముద్ర, నాన్ ఓవెన్ సంచి కొరకు ఒక వేలిముద్ర ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.ఏ చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు కలిగి ఉన్నారో అక్కడ మాత్రమే వేలిముద్రతో నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడుతుందని, పోర్టబిలిటీ విదానం ద్వారా ఇతర షాపులలో రేషన్ బియ్యం పొందే వారికి నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడదని,రేషన్ కార్డుదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## అన్నదాతలను ముంచిన మొంథా తుఫాన్...

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతన్నకు అపార నష్టం

కరీంనగర్ మొంథా తుఫాన్ అన్నదాతలను ఆగం చేసింది. భారీ వర్షం రైతన్నకు అపార నష్టం మిగిల్చింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చేతికందిన పంట వర్షార్పణమయింది. వేలాది ఎకరాల్లో పంటలు నేలవాలి నీట మునిగింది. హార్వెస్టింగ్ చేసే పరిస్థితి నెలకొంది. కల్లాల్లో ఆరబోసిన దాన్యం తడిసి మొలుకెత్తే పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల ధాన్యం వరదకు కొట్టుకుపోయింది. ఐకెపి, సహకార సంఘాల కొనుగోలు కేంద్రాలు ధాన్యం రాసులు జలమయమయ్యాయి. హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూర్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధాన్యం రాశులు నీట మునిగి పలుచోట్ల కనిపించకుండా పోయాయి. ఆరుగాల శ్రమించి పండించిన పంట వర్షార్పణం కావడంతో అన్నదాతలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతన్న కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆరుగాల శ్రమించి పండించిన పంట వర్షార్పణం కావడంతో అన్నదాతలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. ఆదుకొమ్మని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మొంథా తుఫాన్ సృష్టించిన భీభత్సంపై నష్టాన్ని అంచనా వేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 30** రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలో పంటలు నీట మునిగి అనేకమంది రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు కోరారు.వరి,పత్తి, మొక్కజొన్న పంటలకు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి వర్షాలు పడడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు సెంటర్లను ఓపెన్ చేసి చేతులు దులుపుకుందని సంపత్ రావు దుయ్యబట్టాడు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో వర్షాలు పడి ధ్యానం మొత్తం తడిసి రైతులు త్రీవ్రంగ నష్టపోయారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం తెచ్చిన రైతులకు సరిపడా టార్పాలిన్ లు ఇవ్వవలసి వుండేదని కానీ ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రికి జూబ్లీహిల్స్ ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేకపోవడం బాధాకరమని చురకంటించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రాష్ట్రంలోని రైతులు నష్టపోయి తీవ్ర ఆందోళన చెందుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నదని రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని సంపత్ రావు ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే పంట నష్టం పై వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. లేనట్లయితే రైతాంగానికి అండగా బిజెపి ఉద్యమిస్తుందని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బీసీ విద్యార్థి దీక్షకు మద్దతు తెలిపిన బీసీ జేఏసీ



రాజ్యసభ సభ్యులు మరియు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణన్న గారి ఆధ్వర్యంలో హైదాబాద్ లోని లకిడికాపూల్ అశోక హొటల్లో బీసీ సంఘాలు,కులసంఘాలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ నవంబర్ 4 వ తేదీన నుంచి 8 వ తేదీ వరకు ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి దీక్షకు సంబందించిన పోస్టర్లను ఆవిష్కరించటం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%% 42./. రిజర్వేషన్ల సాధన కొరకై బీసీ విద్యార్థి జేఏసీ ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి దీక్షకు బీసీ జేఏసీ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, ఈ కార్యక్రమానికి బీసీ విద్యార్థిని,విద్యార్థులు కుల,ప్రజాసంఘాల నాయకులు,కవులు,కళాకారులు,సబ్బండ వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయంతం చేయాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం,బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మెన్ దాసరి ఉషా,బీసీ మహిళా నాయకురాలు దీపాదేవి గౌడ్,బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనతుల రామ్మూర్తి గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనగంటి రాజునేత,జాతీయ బీసీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ,బీసీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ జక్కుల వంశీ కృష్ణ,బీసీ రాష్ట్ర నాయకులు కొండ దేవయ్య,సతీష్,రాందేవ్,బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా..జంపాల రాజేష్,బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చేరాల వంశీ,బీసీ విద్యార్థి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిండ్ల రవికుమార్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి నూకల మధు,రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతల శ్రీనివాస్

## గత అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం.. రీకాల్!





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 30** హుజూరాబాద్ బార్ అససియేషన్ కు చెందిన సుమారు 30 మంది సీనియర్ జూనియర్ న్యాయవాదులు ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్ అధ్యక్షతన అత్యవసర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అందరు న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్ న్యాయవాదుల సంక్షేమానికి విరుద్ధంగా, న్యాయవాదులను కించపరుస్తూ, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లను అవమానపరుస్తూ, అడ్వకేట్లు సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, ఒంటెద్దు పోకడలతో న్యాయవాదులకు అన్యాయం చేస్తున్నందున అందరూ న్యాయవాదులు ఏకపక్షంగా అతన్ని అరుణ్ కుమార్ ను అధ్యక్ష పదవి నుండి రీకాల్ చేస్తూ అతన్ని పదవి నుండి తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. అతని స్థానంలో ఉపాధ్యక్ష పదవిలో ఉన్న నూతల శ్రీనివాసును కొత్త అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ నూతన శ్రీనివాస్ కు మాజీ బార్ ప్రెసిడెంట్ అందే వెంకటేశ్వరరావు, బండి కళాధర్, జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల రమేష్, మాజీ జనరల్ సెక్రెటరీ కడార్ల సాంబమూర్తి, ఏబూసి లింగారెడ్డి, కనకం తిరుపతి, ములుగు కొండయ్య, బత్తుల తిరుపతి, కన్నెబోయిన అశోక్, ములుగు సదయ్య, పొట్లపల్లి శ్రీధర్ బాబు తదితరులు అభినందనలు తెలిపారు. కాగా వీరు న్యాయమూర్తులను కలిసి ఈ ఏకగ్రీవ తీర్మాణ ప్రతులను, నూతన అధ్యక్షుడినీ ఎన్నుకున్న దాని గురించి వివరించినట్లు తెలిపారు.

## ఉప్పొంగిన ఆకేరు వాగు

వరంగల్ మొంథా తుఫాన్ కారణంగా నిన్న కురిసిన వర్షాలకి ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఉప్పరపల్లి ఊర చెరువు ఉదృతంగా మత్తడి పోస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రవాహ ఉదృతి అతిగా వుండటంతో ఉప్పరపల్లి వైపునే ఆర్టిసి బస్సు నిలిచిపోయాయి. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో పంట నష్టం వాటిల్లింది. అకాల వర్షానికి వరి, మొక్కజొన్న,పత్తి,మిరుప, కంది పంటలలో నష్టం రావటంతో అన్నదాతలు ఆందోళనలో పడ్డారు.

# రెండేళ్లపాటు ఖాళీగానే సింగూరు ప్రాజెక్ట్

# నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు



**ఆందోల్ నియోజకవర్గం అక్టోబర్ 30 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు జలాశయానికి, మరమ్మతులు చేపట్టేందుకు, హైదరాబాదు నగర ప్రజారోగ్య, పురపాలక ఇంజనీరింగ్ శాఖల అధికారులు, కార్యచరణ రూపొందించారు, ఇటీవల నీటిపారుదల, మిషన్ భగీరథ, హైదరాబాద్ జలమండలి అధికారులతో, టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, కీలక నిర్ణయాలు తీసుకున్నారు, జలాశయం ఆనకట్ట రివిట్ మెంట్ లో, పగుళ్ళు ఏర్పడినట్లు,( ఎన్ డి ఎస్ ఏ) నేషనల్ డ్యామ్ సేఫ్టీ అతరిటీ, నిర్ధారించింది, సాధ్యమైనంత త్వరగా మరమ్మత్తులు చేపట్టాలని, ఆదేశాలు జారీ చేసింది, ఈ నేపథ్యంలో డ్యామ్ లో ప్రస్తుతం, 16 , టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ ఉంచాలని, తొలుత ఉత్తర్వులు జారీ చేశారు, ఇప్పుడు తాజాగా జలాశయాన్ని మొత్తం ఖాళీ చేయాలని ఆదేశించారు, దీంతో నవంబర్ నెలాఖరు లోపు రిజర్వాయర్ ను కాళీ చేసేందుకు, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు, డిసెంబర్, 2025 నుంచి రెండేళ్ల పాటు, రిజర్వాయర్ లో నీటిని నిల్వ చేసే అవకాశాలు ఉండవని అధికారులు చెబుతున్నారు, ఇప్పటికే డ్యాం మరమత్తుల నిమిత్తం,రూ, 16 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది, టెండర్ ఖరారు కావడంతో, గుత్తేదారు పనులు చేపట్టేందుకు, ఈ రిజర్వాయర్ నుంచి, హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, 7, టిఎంసిలు, మిషన్ భగీరథకు 6, టీఎంసీల, నీటిని కేటాయించారు, దీంతోపాటు సంగారెడ్డి, జిల్లాలోని ఆయకట్టుకు 4, టిఎంసిల నీటిని విడుదల చేస్తున్నారు, మరమ్మత్తుల నేపథ్యంలో జలాశయంలో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని, మొత్తం విడుదల చేయాలని నిర్ణయించారు, ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంతో పాటు, ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాలకు, మిషన్ భగీరథ పథకం ద్వారా, తాగునీటి సరఫరా లో ఆటంకాలు తలెత్తకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఉత్తర్వుల్లో నీటిపారుదల శాఖకు సూచించారు, తాగునీటి సరఫరాకు అవసరమైన చోట, ప్రత్యేకంగా బోరు బావుల తవ్వకాలు చేపట్టాలని పేర్కొన్నారు......



# జోగిపేటలో ప్రాణాంతకంగా మారిన రోడ్లు

# పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్– జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని, గౌని చౌరస్తా వద్ద , పోచమ్మ వీధిలో, క్లాక్ టవర్ సమీపంలో, రోడ్లు బాగోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ప్రమాదాల బారిన పడుతున్నారని, పలువురు పట్టణ ప్రజలు తెలిపారు, గౌని చౌరస్తా వద్ద గోతులు ఏర్పడి, దాదాపు సంవత్సరం దాటిన, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన, పట్టించుకోవడంలేదని, పట్టణ ప్రజలు, తెలియజేశారు, ఇది ఇలా ఉంటే పోచమ్మ వీధిలో రోడ్డు మధ్యలో, గోతులు ఏర్పడి, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, అలాగే మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే దారిలో, మెయిన్ రోడ్డు మూల మలుపు వద్ద, గోతులు ఏర్పడ్డాయని, అయినా మున్సిపల్ అధికారులకు, కనిపించడం లేదా అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు, క్లాక్ టవర్ దాటిన తర్వాత, ప్రభు మందిర్ సమీపంలో, మెయిన్ రోడ్డుపై గోతి ఏర్పడి, సంవత్సరాలు గడుస్తున్నా, ఏ ఒక్కరు పట్టించుకోవడంలేదని, జోగిపేట మున్సిపల్ అభివృద్ధి ప్రకటనలకే తప్ప, అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని, పలువురు ఆవేదన వ్యక్తపరిచారు, వెంటనే మునిసిపల్ అధికారులు స్పందించనిచో, ఉద్యమాలు చేపడతామని, పలువురు పట్టణ ప్రజలు హెచ్చరించారు......

# పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న

# మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్,



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 30 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: మర్పల్లి,బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గ్రామస్తులు అందరూ సహకరించాలని మర్పల్లి ఎస్ఐ రవుఫ్, బాల్యం పిల్లల హక్కు ఆట పాటలు ఆ డుకునే వయసులో పెళ్లిళ్లు చేయకూడదని సిరిపురం హాస్టల్ సంక్షేమ అధికారి తుల్జారాం గౌడ్ అన్నారు,గురువారం మర్పల్లి మండలం లోని సిరిపురం గ్రామం లో నల్ల పోచమ్మ గుడి దగ్గర పౌర హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ చట్టం బాలవిహాలు నిరోధక చట్టం వంటి వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు 18 ఏండ్ల లోపు పిల్లలందరినీ చదివించాలని సూచించారు పిల్లలు పనిలో పెట్టుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు బాల్యవివాళ్ళు చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 ఏళ్లు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని ఎక్కడైనా బాల్య వివాలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు సిరిపురం కార్యదర్శి మహేష్ గౌడ్ సిరిపురం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ముస్లిం సోదరి

# శివాలయంలో అన్న ప్రసాద వితర

## అభినందించిన అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధిఅక్టోబర్30 :** మతాలు వేరయినా దేవుడు ఒక్కడే.పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే ఎవరు తిన్నా ఆ అన్నమే.. ఎవరు తాగినా ఆ నీళ్లే.. మంచి మనసు ఉండాలి కానీ.. స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన జమ్మికుంట లో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయంలో ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ భాను – ఉస్మాన్ ల కూతురు అస్మా 23 జన్మదినం సందర్భంగా అన్నపూర్ణ సేవ సమతి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ 200మందికి చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ... తమ కూతురు అస్మా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం 10మందికి అన్నదానం చేసేదని, అస్మా ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం లండన్ లో చదువుతోందని ఆమె కోరిక మేరకు పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని.. హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే దుస్తులకు తప్పు.. మనసుకు కాదని.. అందరం ఒక్కటే.. అందరి దేవుడు ఒక్కడేనని.. శివుడు, అల్లా అయిన మనే చేసే పూజని బట్టి సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం కుటుంబం ను హాజరైన భక్తులు ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసిన భాను కుటుంబాన్ని అన్నపూర్ణ సేవా సమితి భక్తులు సభ్యులు భాను ని శాలువతో సత్కరించి, కులమతాలకు అతీతంగా అన్న ప్రసాద వితరణ చేసినందుకు గాను అభినందించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చిదురాల నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణమూర్తి రాధిక కొమురవెల్లి వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వాతి – మురళీకృష్ణ, మహమ్మద్ అస్మా పుట్టినరోజు సందర్భంగా భాను – ఉస్మాన్ అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.



# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా

# కేంద్రంలో క్రొవ్వొత్తుల ర్యాలీ.

## అమరుల త్యాగం అజరామరం:

## జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 30 (ప్రజాబలం ప్రతినిధి)**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాల్లో భాగంగా వారిని స్మరిస్తూ జిల్లా కేంద్రంలో నేతన్న చౌరస్తా నుండి అంబేద్కర్ మీదుగా గాంధీ చౌరస్తా వరకు క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నిరవాళ్ళు అర్పించిన జిల్లా ఎస్పీ పోలీస్ యంత్రాంగం.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువవద్దని,వారి త్యాగాల ఫలితమే నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని,ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ వారోత్సవలు నిర్వహిస్తున్నమని అందులో భాగంగా ఈ సంవత్సరం వారిని స్మరిస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, సైకిల్ ,2కె రన్, వ్యాసరచన పోటీలు,షార్ట్ ఫిలిమ్స్,ఓపెన్ హౌస్ కార్యక్రమలు నిర్వహించామన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.ఈఅదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్,అదనపు ఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు కృష్ణ,మొగిలి,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి,మధుకర్, ఎస్.ఐలు,ఆర్.ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన

# హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు బైరిపాక జయకర్

## మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు

## వి .వి .రత్నం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంలో వేములవాడ కోర్టు బార్ కౌన్సిల్ హాల్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం రోజున సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయ వ్యవస్థ మరియు రాజ్యాంగ విలువలను కాపాడాలని తీర్మానించారు. అలాగే నవంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ లో జరగనున్న దళితుల ఆత్మ గౌరవ మహా నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని బార్ కౌన్సిల్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు బైరిపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వి .వి. రత్న మాట్లాడుతూ సి.జె.ఐ. బి. ఆర్. గవాయి పైన జరిగిన దాడి అనేది న్యాయవ్యవస్థపై, రాజ్యాంగం పై జరిగిన దాడి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు గుడిసె సదానందం, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఎలగందుల బిక్షపతి మాదిగ, బార్ కౌన్సిల్ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com